తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఇక టీనేజీ వయస్సు మ్యారేజ్ లేనట్టేనా!

అమ్మాయి పెళ్లికి ఏది సరైన వయసు? నలభై ఏళ్ల క్రితం ఆడపిల్ల వివాహ వయస్సు పదిహేనేళ్లు. తరువాత దానిని పద్దెనిమిదికి పెంచారు. ఇక ముందు మగపిల్లలతో సమానంగా ఆడపిల్ల పెళ్లి వయస్సు కూడా 21 ఏళ్లుగా సర్కార్ చట్ట సవరణ చేయనుంది. జయా జైట్లీ నేతృత్వంలో ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ కమిటీ సిఫార్సులను కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది. ఇక పార్లమెంట్ ఆమోదం పొందటమే తరువాయి. అంటే ఇకపై మన దేశంలో టీనేజ్ వివాహాలకు ఛాన్స్ లేదు. బాల్య వివాహాలకు పూర్తిగా చెక్ పెట్టటంతో పాటు మహిళా సాధికారతకు ఈ సవరణలు దోహదం చేస్తాయి.అబ్బాయిలతో పాటు అమ్మాయి వివాహ వయస్సు 21 ఏళ్లకు పెంచుతామని గత ఏడాది ప్రధాని మోడీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రస్తావించారు. ఆ ప్రతిపాదన ఇప్పుడు కార్యరూపం దాల్చుతోంది. ఇందులో భాగంగా బాల్య వివాహాల నిషేధ చట్టం 2006, మ్యారేజ్ యాక్ట్‌తో పాటు హి ందూ వివాహ చట్టం-1955 వంటి వ్యక్తిగత చట్టాలను సవరిస్తా రు. స్త్రీ మాతృత్వ వయస్సు, ఎమ్ఎమ్ఆర్ (మ్యాటర్నల్ మో ర్టాలిటీ రేట్) తగ్గించటం, మెరుగైన పోషకాహార స్థాయి వంటి పలు అంశాలను జయ జైట్లీ నేతృత్వంలోని కేంద్ర టాస్క్‌ఫోర్స్ అధ్యయనం చేసింది. పలు సిఫార్సులతో కూడిన తన నివేదికను గత డిసెంబర్‌లో నీతి ఆయోగ్‌కు సమర్పించింది. ఈ కమిటీ సిఫార్సుల ఆధారంగా బుధవారం బాలికల వివాహ వయస్సు 21కి పెంచుతూ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సిఫార్సు వెనక ఏ ఇతర కారణాలు లేవని కేవలం మహిళల సాధికారత మాత్రమే ఉందని జయా జైట్లీ స్పష్టం చేశారు.జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం 2015-16లో 27 శాతంగా ఉన్న బా ల్యవివాహాలు 2019-21లో 23 శాతానికి తగ్గాయి. బాలికల వివాహ వయస్సు 21 ఏళ్లు చేయటం వల్ల మైనర్ పెళ్లిళ్లు గణనీయంగా తగ్గే అవకాశం ఉ ంది. అలాగే, ఆడపిల్లలు ఉన్నత చదువుల అవకాశాలు కూడా మెరుగవుతాయి. ఈ సిఫార్సు లు చేయటానికి కమిటీ అనేక మంది నిపుణులతో పాటు దేశ వ్యాప్తంగా యువతీ యువకుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంది. వారితో విస్తృతమైన సంప్రదింపులు జరిపింది. వివాహ వయస్సు పెంపు నిర్ణయం యవతపై నేరుగా ప్రభావం చూపుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని దేశంలోని అన్ని వర్గాలు, ప్రాంతాల నుంచి విస్తృత స్థాయిలో అభిప్రాయ సేకరణ జరిపారు. ఇందులో 16 విశ్వవిద్యాలయాలు, పదిహేను ఎన్జీవోలు పాల్గొన్నాయి. పట్టణ, గ్రామీణ, అట్టడుగు ప్రాంతాల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. బాల్యవివాహాలు ఎక్కువగా జరిగే రాజస్థాన్‌లోని పలు జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది కమిటీ. అభిప్రాయ సేకరణలో చాలా మంది వివాహ వయస్సు 22-23 మధ్య ఉండాలని సూచించినట్టు కమిటీ తెలిపింది. అదే సమయంలో కొన్ని వర్గాల నుంచి అభ్యంతరాలు కూడా వచ్చాయి. అయితే టార్గెట్ గ్రూప్ అభిప్రాయాలే ముఖ్యం గనుక ..వారు చెప్పిన అంశాలనే టాస్క్ ఫోర్స్ పరగణలోకి తీసుకుంది. నీతి ఆయోగ్‌కి చెందిన డాక్టర్ వి కె పాల్, డబ్ల్యుసిడి, ఆరోగ్య, విద్యా, మంత్రిత్వ శాఖల కార్యదర్శులు కమిటీ సభ్యులుగా ఉన్నారు. వివాహ వయస్సు పెంపు విషయానప్ని సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. అందుకు ప్రజలను చైతన్యవంతులను చేసే కార్యక్రమాలను రూపొందించాలని కమిటీ సిఫార్సు చేసింది. అమ్మాయిలకు పాఠశాలలు, విశ్వవిద్యా లయాల ప్రవేశ అవకాశాలను విస్తృతం చేయాల్సిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. అలాగే లైంగిక విజ్ఞానం పాఠాలను బోధనాంశాలుగాచేర్చాలని సిఫార్సు చేసింది. పాలిటెక్నిక్ వంటి శిక్షణ సంస్థలలో మహిళలకు శిక్షణ, నైపుణ్యాలు, వ్యాపార శిక్షణతో జీవనోపాధి అవకాశాలను పెంపొందించాలని కూడా కమిటీ సిఫార్స్ చేసింది. ఆర్థిక స్వేచ్ఛ ఉన్న అమ్మాయిలకు చిన్న వయస్సులో పెళ్లి చేసే ముందు తల్లిదండ్రులు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. అందుకే ఈ సిఫార్సులు చేశారు. నిజానికి, పెళ్లి వయసు ఎంత ఉండాలనే దానిపై మన దేశంలో భిన్నాభిప్రాయలు ఉన్నాయి. మన చారిత్రక నేపథ్యం ..భిన్న సంస్కృతులు దానికి ఒక కారణం కావచ్చు, అయితే మొదటి సారి అధికారిక వివాహ వయస్సు నిర్ణయించింది మాత్రం బ్రిటిష్ వారే. ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 1929లో బాల్య వివాహ నిరోధక చట్టం తెచ్చింది. తరువాత ఇది శారదా చట్టంగా ప్రసిద్ధి చెందింది. దాని ప్రకారం ఆడపిల్ల వివాహ వయస్సు పద్నాలుగు సంవత్సరాలు, అబ్బాయిలకు పద్దెనిమిది సంవత్సరాలు. భారతదేశంలో సాంఘిక సంస్కరణ ఉద్యమ ఫలితం చట్టం. చట్టం చేశారు కానీ బ్రిటిష్ వారు కూడా దానిని ప్రభావవంతంగా అమలు చేయటంలో విఫలమ య్యారు. హిందూ, ముస్లిం మతవాద గ్రూపుల మద్దతు కోల్పో తామనే భయం వల్ల నాటి బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం దీనిని సమర్ధవంతంగా అమలు చేయలేదు. ఇప్పుడు కూడా దేశంలో చాలా చోట్ల ముఖ్యంగా రాజస్థాన్, హర్యానా వంటి రాష్ట్రాలలో ఈ చట్టం అమలు అంతంత మాత్రమే. ఇప్పటికీ చాలా వరకు గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు సాధారణ వ్యవహారం గానే ఉంది. స్వాతంత్ర్యానంతరం 1949లో భారత ప్రభుత్వం బాలికల వివాహ వయస్సును పదిహేనేళ్లకు పెంచింది. తరువాత 1978లో అప్పటి జనతా ప్రభుత్వం అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లను వివాహ వయస్సుగా చట్ట సవరణ చేసింది. గత నలభై మూడేళ్లుగా ఇదే అధికారిక వివాహ వయసుగా ఉంది. అంతకన్నా తక్కువ వయసు బాల బాలికలకు పెళ్లి చేస్తే అది బాల్య వివాహమవుతుంది.. పెళ్లి జరిపించిన వారు శిక్షార్హులు అవుతారు. రెండేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించవచ్చు. ప్రస్తుతం మన దేశంలో బాలికల కనీస పెళ్ళి వయసు 18 ఏళ్లయినా ప్రపంచంలోనే అత్యధిక మైనర్ వివాహాలు జరుగుతున్నది మన దగ్గరే. ప్రతి రోజు పెద్ద సంఖ్యలో చిన్నారులు పెళ్ళిపీటలు ఎక్కుతున్నారు. అయితే మార్పు ఒక్కరో జులో రాదు. గతంలో ఉన్నట్టు ప్రస్తుత పరిస్థితి లేదు.. ఎంతో కొంతమార్పు వచ్చింది. తాజా సవవరణలతో మరింత మార్పు కు అవకాశం ఉందనటంలో సందేహం లేదు.

# ఎమ్మెల్యే సునీత ఎన్నికల హామీలను నెరవేర్చాలి

## - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్




ఆలేరు, సెప్టెంబర్ 15(తీన్మార్ న్యూస్): ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గోడ పత్రికల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇగ్బాల్ మాట్లాడుతూ 2018 గత సాధారణ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తమను ఎన్నికల్లో గెలిపిస్తే ఆలేరు ప్రాంత ప్రజల సాగు త్రాగునీటి అవసరాల కోసం గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని, ఆలేరులో ఉన్నటువంటి 30 పడకల ప్రభుత్వాసుపత్రిని 100 పడకలతో ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని, ఆలేరును రెవెన్యూ డివిజన్ గా అభివృద్ధి చేస్తామని, దీనివల్ల ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తమకు ఓటేయాలని నమ్మబలికారు. అనంతరం ఐదు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ గంధమల్ల రిజర్వాయర్లో తట్టెడు మట్టి తీయలేదని ఆలేరు లో ఉన్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సేవలను 15 పడగలకు దిగజార్చాలని అదేవిధంగా ఆలేరును రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే గత రెండు సంవత్సరాల క్రితం సీఎం కేసీఆర్ నాతో చెప్పారు. రెవిన్యూ డివిజన్ అతి త్వరలోనే వస్తుందని పత్రికా విలేకరుల సమావేశం పెట్టి మరీ చెప్పారు. అయినప్పటికీ గత ఎన్నికలలో గెలుపు కోసం ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని అన్నారు. అతి చిన్న ప్రాంతాలను కూడా రెవెన్యూ డివిజన్ గా మారుస్తున్న ప్రభుత్వం నియోజకవర్గ కేంద్రమైన ఆలేరును అభివృద్ధిని ఎమ్మెల్యే కక్షపూరితంగా అడ్డుకుంటున్నారని రాష్ట్రం అంతక నియోజకవర్గ కేంద్రాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసినప్పటికీ మన ఆలేరులో మాత్రం నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో కాకుండా యాదిగిరిగుట్ట కు తరలించడం వెనుక కారణం ఏమిటో ఆలేరు ప్రాంతం ప్రజలకు ఎమ్మెల్యే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణంలో ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్న రైల్వే అండర్ పాస్ నిర్మాణం పూర్తి కావడం లేదని దీనికి ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి కారణమని అన్నారు. ఆలేరు పెద్దవాగు పై బ్రిడ్జిని వెడల్పు చేయకపోవడం వలన అనేక ప్రమాదాలకు కారణం అవుతుందని, ఈ వాగు పై జరిగిన ప్రమాదాల వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోయారని మరి ఎందరో వికలాంగులుగా మారారని, అయినప్పటికీ పెద్ద వాగు పై బ్రిడ్జి నిర్మాణం జరగడం లేదని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత దాదాపుగా 10 సార్లు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని ఇందులో దాదాపుగా 20 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని, అందులో ఆలేరు నియోజకవర్గ ప్రజల అవసరాల కోసం కేటాయించిన మన వాటా ఎంతనో మన ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి ఒకసారి ప్రజలకు తెలపాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పై ఒత్తిడి చేసి ఆలేరు ప్రాంత ప్రజలకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం వారు కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మోరిగాడి రమేష్, సూదగాని సత్య రాజయ్య, నల్లమాస తులసయ్య, గణగాని మల్లేశం, పిక్క గణేష్, చేన్న రాజేష్, మాదాని నవీన్, మిట్ట శంకరయ్య, మోరిగాడి అశోక్, మోరిగాడి అజయ్, వడ్డేమాన్ బాలరాజు, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, చౌడబోయిన యాదగిరి, పొన్నం లక్ష్మయ్య, గ్యార భాస్కర్, బండ శీను, మోడీగారి అంజయ్య, పటేల్ గూడెం చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన గడువులోగా జీతాలు ఇవ్వకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తాం

## - ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్



ఆలేరు, సెప్టెంబర్ 15తీన్మార్ న్యూస్): గత 3 రోజులుగా తమకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి ముందు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సమ్మెకు దిగిచచ్చిన కాంట్రాక్టర్ 10రోజుల్లో కార్మికులకు రావాల్సిన అన్ని రకాల బకాయిలు ఇస్తానని కార్మికులతో, కార్మిక సంఘ నాయకుల సమక్షంలో కాంట్రాక్టరు, జిల్లా హెల్త్ ఆఫీసర్ ఒప్పుకోవడం జరిగిందని ఇచ్చిన హామీతో తమ సమ్మెను కార్మికులు విరమించారని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ తెలిపారు. ఈ సమ్మెలో ప్రారంభం నుండి కార్మికులతో అండగా ఐ.ఎఫ్.టీ.యూ నిలబడిందని, కార్మికుల పక్షాన భాగమై పోరాడిందని ఫలితంగా, కాంట్రాక్టర్ కార్మికులకు ఇవ్వాల్సిన జీతాలు పది రోజుల లో ఇస్తానని మెడికల్ ఆఫీసర్ ముందు అంగీకరించడం జరిగిందని అన్నారు. హాస్పిటల్ ని నిత్యం పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికుల జీతాల్లో కోత విధించడం, 4నెలలుగా వారి జీతాలు పూర్తిగా ఆపడం వలన కార్మికులు కుటుంబాలను పోషించుకోవడంలో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారని, జీతాలు ఆపడం సరికాదని అన్నారు. జిల్లా వైద్య అధికారి మరియు హాస్పిటల్ సూపెరింటెండెంట్ సమక్షంలో కాంట్రాక్టరుతో మాట్లాడగా పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం నుండి రూ.15,600/- జీతం వస్తుండగా అందులో పి.ఎఫ్, ఈ. ఎస్ఐ, పోనూ రూ.12,093/- రూపాయలు రావాలని, కానీ కాంట్రాక్టర్ కిషోర్ కాంట్రాక్టు తీసుకున్న దగ్గరనుండి వారికి రూ.8,000/- మాత్రమే ఇస్తున్నాడనీ, ఇది పారిశుధ్య కార్మికుల శ్రమను దోచుకోవడమేనని, 11 నెలలుగా కోత విధించిన మొత్తం జీతాన్ని కార్మికులకు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. కార్మికులకు పని చేయడానికి కావాల్సిన కనీస అవసరాలైన చీపురు కట్టలు, ఫినాయిల్ కూడా సక్రమంగా ఇవ్వడం లేదనీ, ఎన్ని సార్లు అడిగినా నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నాడనీ అందుకే కార్మికులు రోడ్డు ఎక్కాల్సి వచ్చిందని అన్నారు. ఏదైతే కాంట్రాక్టర్ కిషోర్ పెట్టిన గడువు లోగా కార్మికులకు రావాల్సిన అన్ని బకాయిలు చెల్లించాలని, లేని పక్షంలో మళ్ళీ సమ్మె చేయడానికి కార్మికులు వారికి మద్దతుగా ఐ.ఎఫ్.టీ.యూ. ఎప్పుడూ ముందుంటుందని, 7గురు కార్మికులే వీళ్ళ సమ్మెతో ఏమవుతుంది అని అనుకోవద్దని అవసరమైతే ఆ 7గురి తోనే ఉద్యమాన్ని ఎగబాకిస్తామని తేల్చి చెప్పారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతి నియోజకవర్గ కేంద్రానికి 100పడకల ఆసుపత్రి ఇస్తామని హామీ ఇచ్చి, ఆలేరులో 100 పడకలను పెంచగ పోగా 30 పడకలుగా ఉన్నదాన్ని 15 పడకల ఆస్పత్రిగా దిగడార్చాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు ఇక్కిరి కుమార్, మార్కొండయ్యా, ఉదయ్, కార్మికులు పుట్ట స్వరూప, బైరి రాము, బైరి చంద్రయ్య, గ్యార సత్తమ్మ, ఆలేటి బాలమని, మెట్టిపల్లి పుష్ప, పర్రె మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి సంతలో దొంగలు

- ఖరీదైన ఫోన్లే టార్గెట్
- ప్రతి సోమవారం సంతలో దొంగతనాలు
- కనిపించని సీసీ కెమెరాలు
- పోలీస్ నిఘా ఉంచాలంటున్న ప్రజలు

పాలేరు, సెప్టెంబర్ 15(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే వారపు సంతకు వెళ్తున్నారా .? వెళ్ళేటప్పుడు ఖరీదైన చరవాణిని (మొబైల్ ఫోన్) వెంట తీసుకెళుతున్నారా.? అయితే తస్మాత్ జాగ్రత్త, సంతకు వెళ్ళాకా కూరగాయలు కొనే బిజీ లో మీరు ఉంటే, మీ దగ్గర ఉన్న ఖరీదైన మొబైల్ పై దొంగల చూపు ఉంటుంది. ఏ మాత్రం జాగ్రత్త లేకపోతే ఆదా మరిచారా అంతే మీ మొబైల్ ఫోన్ పోవడం పక్కా ప్రతి సోమవారం జరిగే సంత బాగా రద్దీగా ఉండడంతో దొంగలు తమ చేతి వాటాన్ని చూపిస్తూ సెల్ ఫోన్లు దొంగతనానికి పాల్పడుతున్నారు. ఈ దొంగతనాలు జరగబట్టి చాలా నెలలు అవుతుందంటే అర్దం చేసుకోవచ్చు. దొంగలకు సోమవారం సంత వచ్చిందంటే పండుగే వారి దొంగతనాలు మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్థిల్లుతుంది అని చమ్కరిస్తున్నారు. సంతకు వచ్చే జనాలు ఇప్పటికే మండల పరిధిలో పదుల సంఖ్యలో మొబైల్ లు పోగొట్టుకున్న వారు ఉన్నారు అంటే నమ్మశక్యం కావడం లేదు. అలా మొబైల్ పోగొట్టుకున్న వారు స్థానిక పోలీసు స్టేషన్ లో పిర్యాదులు చేసిన దాఖలు బోలెడు కూరగాయలు కొనే పనిలో మిరుంటే మొబైల్ కొట్టేసే పనిలో వారుంటారు.

**నిఘా నేత్రం ఎక్కడ..?**

కూసుమంచి మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే సంత నిత్యం రద్దీగా ఉంటుంది. వందల మంది చుట్టుపక్కల గ్రామాల నుండి కూరగాయలు కొనేందుకు వస్తుంటారు. అంత రద్ది ప్రాంతంలో కనీసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. సీసీ కెమెరాలు లేకపోవడంతో దొంగలు రెచ్చిపోతున్నారు. దీంతో దొంగలు ఎటువంటి బెరుకు లేకుండా వారి పని(దొంగతనాలు) కూడా సులువుగా కానిచ్చేస్తున్నారు. రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజల నుండి డిమాండ్ వస్తుంది. సీసీ కెమెరాలు ఉంటేనే దొంగలకు భయం ఉంటుంది. దొంగతనాలకు పాల్పడే వారిని గుర్తించడం తేలికవుతుంది అంటున్నారు. అలాగే సంత జరిగే ప్రాంతంలో విధి దీపాలు కూడా అంతంత మాత్రమే వెలుగుతున్నాయి.

**పోలీసుల నిఘా ఉండాలి..**

సోమవారం జరిగే సంతలో కనీసం ముగ్గురు పోలీసులతో బీనిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలా పోలీసుల నిఘా ఉంటేనే దొంగతనాలకు బ్రేక్ పడొచ్చు అంటున్నారు ప్రజలు. సంతలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను గుర్తించి విచారిస్తే దొంగలకు సంతలో ఫ్రీగా తిరిగే అవకాశం లేకుండా పోతుంది. అటు సీసీ కెమెరాలు లేక, ఇటు పోలీసుల నిఘా లేకపోతే సంతకు వచ్చే జనాల మొబైల్ లు చోరికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇకనైనా గ్రామ పంచాయితీ అధికారులు స్పందించి నిఘా నేరాలు ఏర్పాటు చేయాలని, పోలీసుల నిఘా ఉండాలని కోరుతున్నారు. లేకపోతే ఈ దొంగతనాలు ఇప్పట్లో ఆగవు.

# ఇబ్రహీంపట్నం లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్





## - ప్రారంబించిన రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో రాచకొండ కమిషనరేట్ ఇబ్రహీంపట్నం డివిజన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సీపీ డీఎస్ చౌహాన్ తో కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రారంబించారు. అనంతరం మీడియా సమావేశంలో ప్రసంగించారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, డీసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు, గ్రంధాలయ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ స్రవంతి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, ఏసీపీ శ్రీనివాస్ రావు, సీఐలు, ఎస్ఐలు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ సమావేశం చెయ్యాలి



మక్తల్, సెప్టెంబరు 15(తీన్మార్ న్యూస్): మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మక్తల్ మండలంలోని కర్ని గ్రామంలో నారాయణపేట జిల్లా ఇన్చార్జి మంద నరసింహ మాదిగ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ లా ఏబిసిడి వర్గీకరణ చేస్తామన్నారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా ఏబిసిడి వర్గీకరణ చేయలేకపోయారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ, ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కర్ని గ్రామంలో మక్తల్ మండల నాయకులు పి.తేజ, బి.వెంకటేష్ మాదిగ, భీమేష్ మాదిగ ఆధ్వర్యంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ని ఎన్నుకున్నారు. అందులో భాగంగానే గ్రామ కమిటీ అధ్యక్షులు హెచ్ వెంకటేష్, ఉపాధ్యక్షులు ముంబై అంజప్ప, అధికార ప్రతినిధి బలరాం, ప్రధాన కార్యదర్శి జి.శంకర్, కోశాధికారి సురేష్, సీనియర్ నాయకులు బాలప్ప, బెంగళూరు రంగప్ప, కార్యదర్శి డి.నరసింహ, కార్యవర్గ సభ్యులు రంగప్ప, అలియాస్ రవి, పి.అంజి మారుతి, ప్రవీణ్ కుమార్, శేఖర్, కే కృష్ణయ్య, టి.వెంకటేష్, తిమ్మన్న, వెంకటయ్య లను ఎన్నుకున్నారు.

# పార్లమెంట్ సమావేశాలలో మహిళా బిల్లు ప్రవేశ పెట్టాలి



## - బిఎస్పీ మండల మహిళా కన్వీనర్ కక్కిరేణి శిరీష డిమాండ్

రామన్నపేట, సెప్టెంబర్ 15(తీన్మార్ న్యూస్):
ఈ నెల 18 నుండి ప్రారంభం అయ్యే పార్లమెంట్ సమావేశాలలో మహిళా బిల్లును ప్రవేశ పెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్ కలిపించాలని బిఎస్పీ రామన్నపేట మండల మహిళా కన్వీనర్ కక్కిరేణి శిరీష డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె రామన్నపేట పార్టీ ఆఫీస్ లో మాట్లాడుతు స్దానిక సంస్థలలో మాదిరిగా చట్ట సభలలో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కలిపించాలని డిమాండ్ చేశారు. అవసరం అయితే ప్రతి పక్షాల మద్దతుతో ఈ పార్లమెంట్ సమావేశాలలో బిల్లు పెట్టాలని ఆమె కోరారు.

# కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, రిలే నిరాహార దీక్ష

## - 5వ రోజుకి చేరిన దీక్ష

మక్తల్, సెప్టెంబరు 15(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ ఇంచార్జి బోడి తేజ మాట్లాడుతూ సెప్టెంబర్ 18 నుండి 22 వరకు జరుగు పార్లమెంటు అత్యవసర సమావేశాల్లో ఎస్సీ ల ఏబీసీడీ వర్గీకరణ బిల్లు పెట్టి బిజెపి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ కార్యాలయం ముందు కొనసాగుతున్న దీక్షా ఐదవ రోజుకి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నారాయణ పేట జిల్లా అధ్యక్షులు గుడిసె వెంకటయ్య మాదిగ, జిల్లా నాయకులు హన్మంతు మాదిగ, ఎమ్మార్పీఎస్ బోడి తేజ మాదిగ, బి.వెంకటేష్ మాదిగ, భీమేష్ మాదిగ, హెచ్ వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో జరుగుచున్నాయి. నిరాహార దీక్ష




కార్యక్రమంలో హెచ్ వెంకటేష్ మాదిగ, రాములు మాదిగ, జె అంజప్ప మాదిగ, లింగన్న మాదిగ, భీమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# విజయభేరితో ఎన్నికల శంఖారావం





మక్తల్, సెప్టెంబర్ 15(తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా, మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈనెల 17వ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన విజయభేరి సభకు సంబంధించి జిల్లా వాకిటి శ్రీహరి వివాసంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు ఏఐసీసీ అబ్జర్వర్ మోహన్ కుమార్ జన సమీకరణకు సంబంధించిన విషయాలను చర్చించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయభేరి ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమర శంఖారావం పూర్తిస్తుందన్నారు. ఈ సభకు మక్తల్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలు విచ్చేసి కనివిని ఎరుగని స్థాయిలో సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ నేత నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి, పిసిసి అధికార ప్రతినిధి నాగరాజ్ గౌడ్, ఎన్నారై కోర్ కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, పిసిసి సభ్యులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, డిసిసి కార్యదర్శిలు, మక్తల్ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారానే మాదిగ, మాదిగ ఉప కులాలకు భవిష్యత్తు

**- బిజేపి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకపోతే మాదిగల తిరుగుబాటు**

**- మూడు దశాబ్దాల వర్గీకరణ సుదీర్ఘ పోరాటం**

**- బిజేపి న్యాయమైన ముగింపు నివ్వాలి**



వనపర్తి టౌన్, సెప్టెంబర్15(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలో మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రెండవ రోజు రిలే నిరసన దీక్షలు కొమ్ము చెన్న కేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మీసాల నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. గంధం గట్టయ్య మాదిగ రిటైర్డ్ పోస్ట్ మాస్టర్, ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అనుబంధాల సమన్వయకర్త పాల్గొని మాట్లాడుతూ ఈనెల 18 నుండి జరుగుతున్న పార్లమెంటు సమావేశంలో బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. 59 కులాలకు ఉపయోగపడే ఎస్సీ వర్గీకరణ ఏ బి సి డి లుగా విభజించి అందరికీ న్యాయం చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరవాత 100 రోజుల్లో వర్గీకరణ చేయక 9 సంవత్సరాల నుండి కాలయాపన చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకే కాదు కానీ 59 ఉపకులాలకు ఉపయోగం ఉంటుందని చెప్పారు. 59 కులాలకు ఉపయోగపడే వర్గీకరణ బిల్లు వెంటనే పార్లమెంటు లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను బిజెపి విస్మరిస్తే త్రివర పరిణామాలు బిజెపి ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణ సాధించడం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు. వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించకపోతే బిజెపి పార్టీని మాదిగలు ప్రధాన శత్రువుగా చూస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంధం నాగరాజు మాదిగ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్స్ సభ్యులు సిరువాటి శ్రీనివాసులు, ఎస్సీ ఉపకులాల రాష్ట్ర అధ్యక్షులు ఏడవలి భాస్కర్, ఎస్సీ ఉపకులాల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మోలకలపల్లి పరశురాముడు మాదిగ, జిల్లా అధ్యక్షులు గట్టుమీద కురుమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ వీపనగండ్ల మండల కన్వీనర్ విష్ణు మాదిగ, విపనగండ్ల మండల కో కన్వీనర్ దేవని రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ చిన్నంబాయి మండల అధ్యక్షులు నాగరాజు మాదిగ, విపనగండ్ల గ్రామ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీ వల్ల మత్స్యకారులకు తీవ్ర నష్టం

**- నాణ్యమైన 3 అంగుళాల చేప పిల్లలు ఇవ్వాలి లేధా అకౌంట్లలో నగదు జమ చెయ్యాలి**

**- టి ఎం కె ఎం కె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా**





ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగస్టు 26 న ఇబ్రహీంపట్నం వచ్చినప్పుడు 3 అంగుళాల చేప పిల్లలు ఇస్తాం అని చెప్పి శుక్రవారం రోజ 35 ఎం ఎం చేప పిల్లలు ఇస్తార అని, ఇబ్రహీంపట్నంలోని చేప పిల్లలు ఉత్పత్తి కేంద్రం వద్ద ఉచిత చేప పిల్లలు ఇస్తున్న సందర్భంగా తెలంగాణ మత్స్యకారుల మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా, జిల్లా సహాయ కార్యదర్శి స్థానిక మత్స్యకారులతో కలిసి ప్రభుత్వం ఇచ్చే సీడ్ నాణ్యమైన సీడ్ ఇవ్వడం లేదని సెప్టెంబర్ నెలలో 35 ఎం ఎం సైజు కల్గిన చేప పిల్లలు ఇవ్వడం వల్ల మత్స్యకారులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు. ఇలాంటి చేప పిల్లలు వద్దని మొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వచ్చినప్పుడు 3 అంగుళాల చేప పిల్లలు ఇచ్చి ఇప్పుడు మాత్రం చాలా తక్కువ సైజ్ ఇవ్వడం ఎంటని ప్రశ్నించారు. 2,3 గంటల పాటు వాగ్వివాదం చేసారు. నాణ్యమైన చేప పిల్లలు రావడం లేదని తెలువని మత్స్యకారులు మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగష్టులో 2023-24 సంవత్సరం లో 110 కోట్ల రూపాయల బడ్జెట్ తో ఇస్తున్న ఉచిత చేప పిల్లల పథకంలో చేప, రొయ్య పిల్లల టెండర్లలో బారి అవినీతి జరుగుతుందని, గతంలో సంవత్సరంలో 83 మంది టెండర్ దారులు నకిలీ బ్యాంక్ పత్రాలు పెట్టి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారన్నారు. మత్స్యకారుల పేరు చెప్పి దళారీలకు అప్ప చెప్పారని, సొమ్ము ఒకడిది సోకు ఇంకొక్కడిది అంటే ఇదే కావొచ్చు అన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఉచిత చేప పిల్లలు మాకోద్దు మా సోసైటిల అకౌంట్లలో నగదే మాకు ముద్దు అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి మత్స్యకారుల సోసైటిల బ్యాంక్ అకౌంట్లలో నగదు జమ చేయాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా డిమాండ్ చేసారు. జిల్లాలో సుమారు 150 కి పైగా మత్స్య సోసైటీలు ఉన్నాయి.

ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం వల్ల మత్స్య కారులకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా వేసిన చేప పిల్లల ఇప్పటికీ 100,200 గ్రాముల కంటే ఎక్కువ సైజు పెరగలేదు అన్నారు. నాసిరకం చేప పిల్లలు ఇవ్వడం, ఇచ్చే చేప పిల్లలు నవంబర్ నెల గడుస్తున్న ఇప్పటికీ ఇవ్వలేదు గత 5 సంవత్సరాల నుండి మత్స్య శాఖ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ 68 కోట్ల బడ్జెట్ విడుదల చేశారు. కానీ జిల్లాలో సుమారుగా 2 కోట్ల చేప పిల్లలు అవసరం ఉంటే ఇప్పటి వరకు జిల్లాలోనిషాద్‌నగర్, మహేశ్వరం, శంషాబాద్ కొన్ని ప్రాంతాలలో అక్కడక్కడ ఇచ్చి మిగతా జిల్లా వ్యాప్తంగా వెంటనే నాణ్యమైన 3 అంగుళాల చేప పిల్లలు ఇవ్వాలి లేదా అదే అమౌంట్ అకౌంట్లలో నగదు జమ చేయాలి. ఇచ్చే కొలతలో కూడ అన్యాయం జరుగకుండా పారదర్శకంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పంపిణీలో ఆలస్యం అవుతున్నందున ముఖ్యమంత్రి కె సి ఆర్ వెంటనే జోక్యం చేసుకొని టెండర్లు రద్దు చేసి, సొసైటీల బ్యాంకు అకౌంట్లలో నగదు జమ చేయాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం (టి ఎం కె ఎం కె ఎస్) తరపున డిమాండ్ చేసారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బోద్రమోని నర్సింహ్మా, జిల్లా నాయకులు దుస వెంకటేష్, గుండు సురేష్, ఎస్ వెంకటేష్, ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షులు కావాలి లక్ష్మణ్, తవిటి యాదగిరి, గిరి ప్రసాద్, జె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విజయభేరి సభను విజయవంతం చేయండి

**- పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్దన్ రెడ్డి**



పెబ్బేరు, సెప్టెంబర్ 15(తీన్మార్ న్యూస్): టిపిసిసి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయభేరి సభ ఆదివారం రోజున నిర్వహిస్తున్న సభ కు తెలంగాణ ప్రదాత తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్న ఈ సభను తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. 16,17,18 తేదీలలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం తెలంగాణ రాష్టానికి విచ్చేస్తూ సిడబ్ల్యూసి సమావేశం కూడా హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుంది ఐదు గ్యారంటీ హామీలతో విజయబేరీ సభ వేదికగా ప్రకటించబోతున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం తరపున సోనియా గాంధీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టుగా తెలిపారు.


# అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ డిమాండ్ లను పరిష్కరించాలి

**- మంచాల జెడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండల కేంద్రంలో మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ధర్నా శిబిరాన్ని మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగాలను పర్మిట్ చేయాలని, కనీస వేతనం రూ. 26,000/- ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్తలపై ప్రభుత్వం నిర్బంధాన్ని ఆపాలని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ల నాణ్యమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ దోర్జి చందు నాయక్, ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, నాయకులు సత్యం, జనార్ధన్ నాయక్, శివగౌడ్ వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, పాల్గొన్నారు.

# నంది వనపర్తి లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



యాచారం, సెప్టెంబర్ 15(తీన్మార్ న్యూస్): విద్యావంతులు నిరుద్యోగులు సాధారణ కార్యకర్తలు ప్రభుత్వ విధానాలపై విసిగిపోయి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని, యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో కార్యకర్తల ముఖ్య నాయకుల సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి మంకాల దాసు, పార్టీ మండల అధ్యక్షులు మస్కు నరసింహ, పాండు రంగారెడ్డి, వెంకటరెడ్డి, మోటే శ్రీశైలం, కోరే జగదీష్ రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ అని కెసిఆర్ విస్మరించడం చాలా బాధాకరమన్నారు. ధనవంత రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణను నేడు అప్పులపాలు చేసి దేశంలోనే అత్యంత దౌర్భాగ్య స్థితిలో రాష్ట్రాన్ని తీర్చి ధిధతం కేసీఆర్ కే దక్కుతుంది అని అన్నారు. ధరణి అనే ఫోటోలతో నిరుపేదల పోట్టగొట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయల ఖజానా సొమ్ము చేసుకుందని ఆరోపించారు. రాష్ట్రంలో సంపన్నులకే సంక్షేమ పథకాలు అన్న రీతిలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు విద్యావంతులు విశ్లేషకులు అన్నీ గమనిస్తున్నారని, చేసిన తప్పులకు శిక్ష అనుభవించక తప్పదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల బీసీ సెల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు, అన్ని గ్రామాల పార్టీ అద్యక్షులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో ఉత్తమ గ్రామాలుగా 14 గ్రామలు ఎంపిక

**- ఉత్తమ గ్రామలకు అవార్డుల పంపిణి**

**హాజరైన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత రెడ్డి,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): శుక్రువారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్-2023 సం ఉత్తమ గ్రామలుగా ఎంపికైన గ్రామాలకు అవార్డుల ప్రధానోత్సవం,జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు రేగులరైజ్ ఉత్తర్వుల ప్రధాన కార్యక్రమమునకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ సుపరిపాలన, స్థానిక సంస్థల సమిష్టి కృషితోనే గ్రామీణాభివృద్ధిలో అద్భుత ఫలితాలు సిద్ధిస్తున్నాయని, సమగ్రాభివృద్ధి సాధ్యమవుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. దేశంలోనే మరెక్కడా లేని విధంగా తెలంగాణలోని ప్రతి గ్రామంలో నర్సరీలు, డంపింగ్ యార్డ్ లు, వైకుంఠ ధామాలు, హరితహారం అమలు, పల్లె ప్రకృతి వనాలు, ఇంటింటికి శుద్ధి జలాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పల్లె ప్రగతి ద్వారా గ్రామాల్లో సర్పంచులకు మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. గ్రామాలలో పరిశుభ్రత, తడి పొడి చెత్త వేరు చేసి డంపింగ్ యార్డులకు తరలించాలని అన్నారు. సేకరించిన చెత్తతో వర్మి కొంపోస్ట్ చేసి ఎరువుగా ఉపయోగించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాలు కూడా మన రాష్ట్రాని చూసి నేర్చుకుంటున్నాయని అన్నారు. గ్రామాలలో దోమల వలన సీజనల్ వ్యాధులు, డెంగ్యూ జ్వరాలు రాకుండా నిరంతరం పరిశుద్ధ్యం, ఫాగింగ్ చేయించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించి వాతావరణములో కాలుష్యము ఏర్పడకుండా చూడాలన్నారు. గ్రామాలలో సర్పంచుల, పంచాయతీ సెక్రటరీల సేవల వలన జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో గ్రామాలు స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ గ్రామాలుగా ఎంపిక కాబడుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి గ్రామానికి పంచాయతీ సెక్రటరీని నియమించి పల్లెల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ పల్లె ప్రగతిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని తెలియజేశారు. ప్రతి నెల పల్లె ప్రగతిలో నిధులు వస్తున్నందున గ్రామాలలో డ్రైనేజ్, త్రాగునీరు, విద్యుత్, పరిశుద్ధ్యం పనులు నిర్వహించి పల్లెలను అందంగా తీర్చిదిద్దుకుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రి ఉద్యోగుల ఉన్నతిని ఆశించి జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు రేగులరైజ్ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డితో కలిసి జిల్లాలో ఉత్తమ గ్రామలుగా ఎంపికైన 14 గ్రామలకు అవార్డుల ప్రధానోత్సవం, 141 జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు రేగులరైజ్ ఉత్తర్వులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ఈట గణేశ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ప్రభాకర్, జిల్లా పంచాయతి అధికారి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, సంబంధిత మండల ఎంపిడిఒలు, ఎంపిఓలు, జెడ్పీటీసీలు, గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, ఎస్ బి ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠు రోగులు గుర్తింపు -మందులు పంపిణీ


**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు**





రాజోలి, సెప్టెంబర్ 15(తీన్మార్ న్యూస్): మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ తిరిగి కుష్ఠు వ్యాధి గ్రస్తుల గుర్తింపు ఉద్యమం ఆగస్టు 16 నుండి 31వరకు 14రోజుల పాటు ఏఎన్ఎమ్ లు ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది అందరూ లెప్రసి సర్వేలు చేశారని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు తెలిపారు. కుష్ఠు వ్యాధి లక్షణాలు ఉన్న అనుమానిత వ్యక్తుల 79 మందిని గుర్తించడం జరిగింది అని ఆయన అన్నారు. అందులో కుష్ఠు వ్యాధి నిర్ధారణ అయిన 5 మందికి ఈ రోజు రాజోలి గ్రామ ఉప సర్పంచ్ మార్లబీడు గోపాల్ మరియు రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు చేతుల మీదుగా వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పారా మెడికల్ ఆఫీసర్ మల్లి కార్జున, టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, రంజిత్ కుమార్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# బావిలో పడి వ్యక్తి మృతి




రాజపేట, సెప్టెంబర్ 15(తీన్మార్ న్యూస్): పాములపర్తి గ్రామానికి చెందిన సాదుల లావణ్య తన భర్త పిల్లలతో కలిసి రాఖీ పండుగ సందర్భంగా సింగారం గ్రామానికి తన అన్నగారింటికి వచ్చినది అక్కడ రాఖీ పండుగ అయిపోయాక తన భర్త అనారోగ్యానికి గురికావడంతో అక్కడే పది రోజుల నుండి ఉంటుంది. ఈ నెల పదో తారీకు రాత్రి దాదాపు 9:30 గంటలకి తన భర్త ఇంటి నుండి బయటికి వెళ్లివస్తానని అని చెప్పి ఎంతకైనా తిరిగి రాలేదు. ఆమె తన భర్త గ్రామం లో మరియు బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ దొరకలేదు. ఎక్కడ కూడా అతను ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేశారు. ఇట్టి ఫిర్యాదు పై రాజాపేట పోలీసు వారు విచారణ ప్రారంభించగా అదే సింగారం విలేజ్ చెందిన కొంతమంది గ్రామస్తులు ఒక వ్యవసాయ బాయిలో వ్యక్తి మరణించినట్లు సమాచారం రాగ రాజపేట పోలీసు వారు వెళ్లి శవం ని బయటకి తీయగా అట్టి శవం మీసింగ్ అయిన తన భర్త సాధుల పరుశరామ్ దే అని గుర్తించగ శవం ను శవపరీక్ష కొరకు ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం పై స్థానిక ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విజయభేరి బహిరంగ సభకు పట్నం నియోజకవర్గం నుండి ఏర్పాట్లు

**- విజయభేరి ప్రత్యేక పోస్టర్ నీ విడుదల చేసిన మల్ రెడ్డి రంగారెడ్డి**
**- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటి కి రెప్పలా కాపాడుకుంటాం**
**- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం**

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): సెప్టెంబర్ 17న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రాంతంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయబేరి సభకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి దాదాపు 25 వేల మందిని తరలిస్తున్నట్టు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్ లను ప్రజల్లోకి తీసుకు వెళ్తామని రేపు సోనియా గాంధీ ఇవ్వబోయే 5 గ్యారెంటీ స్కీం లను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబెడతామని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని త్వరలో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని



తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులతో పాటు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాలుపంచుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**- రాయపోల్, ఖానాపూర్ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వివిధ పార్టీల నాయకులు**
**- కండువా కప్పి ఆహ్వానించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్ రెడ్డి రంగారెడ్డి**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామం మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామం నుండి బహుజన నాయకుడు మహేష్ మహారాజు తో పాటు రాయపోల్ గ్రామం నుండి వివిధ పార్టీల నాయకులు శాలివాహన సంఘం (కుమ్మర) ప్రతినిధులు శుక్రవారం ఉదయం ఇబ్రహీంపట్నం టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి తొర్రూర్ క్యాంపు కార్యాలయం నందు పెద్ద ఎత్తున వందలాది మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతు బడుగు బలహీన వర్గాలకు హరిజన గిరిజన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. దేశంలో రాష్ట్రంలో బిజెపి బీఆర్ఎస్ పార్టీల పట్ల ప్రజల విసిగిపోయారని అవినీతి బంధుప్రీతి భూకబ్జాలకు పేపర్ లీకేజ్ లకు కేరాఫ్ గా మోడీ కేసీఆర్ లు మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ కలల్ని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రజలు సాకారం చేయబోతున్నారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులతో పాటు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పాలుపంచుకున్నారు.

# వినాయక మండపాల నిర్వహకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

**- ఆలేరు ఎస్సై వెంకట శ్రీను**




ఆలేరు, సెప్టెంబర్ 15(తీన్మార్ న్యూస్): వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు అనుమతి కోసం తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆలేరు ఎస్సై వెంకట శ్రీను శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక మండపాల నిర్వహకులు మండపాల వివరాలను ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీంతో ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు సులువుగా గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. మండపం ఎత్తు. వినాయకుని ఎత్తు, వినాయక నిమగ్నం తేదీ వివరాలు ఆన్లైన్లో పొందుపరచుకోవాలన్నారు.

# నిమ్మ వెంకట్ రెడ్డి సతీమణి అంతక్రియలో పాల్గొన్న మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు



భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మ వెంకట్ రెడ్డి సతీమణి నర్మదా శుక్రవారం ఉదయం హైదరాబాదు తన నివాసంలో అనారోగ్యంతో మరణించారు.

ఈ విషయం తెలుసుకొని పల్లెర్ల గ్రామానికి వెళ్లి మాజీ మంత్రివర్యులు మోతుపల్లి నరసింహులు వెంకట్ రెడ్డిని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ముకుంద రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మోత్కుపల్లి అభిమానులు, నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పట్టు లేని చోట రచ్చ



హైదరాబాద్, : ఇప్పుడుప్పుడే తెలంగాణలో పట్టు సాధించే దిశగా బీజేపీ ముందుకెళుతున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు రాష్ట్రంలో బీజేపీకి పెద్ద పట్టు దొరకలేదు. కానీ గత రెండేళ్ల నుంచి పరిస్తితి మారింది. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ అనూహ్యంగా పుంజుకుంది. టీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చే స్థాయికి ఎదిగింది. అయితే బీజేపీ ఇంకా పలు జిల్లాల్లో బలపడాలి. కొన్ని జిల్లాల్లోనే బీజేపీకి బలం కనిపిస్తుంది. మిగిలిన జిల్లాలపై అంత పట్టు ఉన్నట్లు కనిపించడం లేదు. ముఖ్యంగా నల్గొండ, ఖమ్మం, వరంగల్ లాంటి జిల్లాల్లో బీజేపీకి పట్టు కనిపించడం లేదు.అయితే నల్గొండలో పట్టు పెంచుకునే దిశగా బీజేపీ ముందుకెళుతుంది. ఇటీవల ధాన్యం అంశంపై బండి సంజయ్ నల్గొండ జిల్లాలో పెద్ద ఎత్తున పోరాటం చేశారు. దీంతో బీజేపీకి మంచి ఊపు వచ్చింది. ఈ ఊపుని ఇలాగే కంటిన్యూ చేస్తే బీజేపీ ఇంకా ప్లస్ అవుతుంది. కానీ బీజేపీ మాత్రం ఆ దిశగా ముందుకెళ్లడం లేదు. అసలే నల్గొండలో బలం లేదు. పైగా ఇక్కడ నేతలు ఆధిపత్య పోరుతో మరింత దిగజారే పరిస్తితి వచ్చింది. కలిసికట్టుగా పనిచేయాల్సిన నేతలు..అంతర్గత కుమ్ములాటలతో పార్టీని మరింత ఇబ్బంది పెడుతున్నారు.

జిల్లాలో బలమైన క్యాడర్ లేకపోయినా సరే బీజేపీలో మూడు గ్రూపులు నడుస్తున్నాయి. ప్రస్తుతం బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న కంకణాల శ్రీధర్‌రెడ్డి తీరుపై పార్టీలోని మిగతా వర్గాలు గుర్రుగా ఉన్నాయి. ఇటీవల జిల్లా కార్యవర్గాన్ని ఏకపక్షంగా నియమించారని చెప్పి కంకణాలపై వేరే వర్గాలు ఫైర్ అయిపోతున్నాయి.

# 45వేల ఎకరాల్లో శనగ సాగు..



నిజామాబాద్, : యాసంగి ఆరుతడి పంటల్లో ప్రధానమైన శనగను కామారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లో అధికంగా సాగుచేస్తున్నారు. మార్కెట్‌లో శనగ ఉత్పత్తులకు డిమాండ్ ఉండడంతోపాటు, తక్కువ పెట్టుబడి, నీటి వనరులు లేకున్నా పండుతుండడంతో చాలా మంది రైతులు శనగ వైపు దృష్టి సారించారు. వానకాలంలో సాగు చేసిన సోయా, మక్కజొన్న, మిను ము, పెసర వంటి పంటలు కోసిన వెంటనే, తడిగా ఉన్న వ్యవసాయ భూముల్లో రైతులు శనగ విత్తనాలను వేశారు. ఈ సంవత్సరం కామారెడ్డి జిల్లాలో దాదాపు 45వేల ఎకరాల్లో శనగ పంటను సాగుచేస్తున్నారు. శనగ వేసిన తర్వాత భూమిలో తడి ఉంటే చాలు విత్తనం మొలకెత్తుతుంది. అనంతరం వాతావరణంలో ఉండే మంచు, నీటి బిందువులను గ్రహించి పంట ఏపుగా పెరుగుతుంది. యాసంగిలో సాగు చేయడం సులువుగా ఉండడంతోపాటు ఈ ఏడాది అనుకున్న విధంగా వర్షాలు కురవడంతో చాలా మంది రైతులు శనగ పండించారు. జిల్లాలో నల్లరేగడి భూములు అధికంగా ఉండడంతో యాసంగిలో శనగ పంట సాగువిస్తీర్ణం పెరిగింది. కామారెడ్డి జిల్లాలో ఈ సంవత్సరం దాదాపు 45వేల ఎకరాల్లో శనగ పంటను రైతులు సాగు చేస్తున్నారు. ప్రభుత్వం యాసంగిలో ఆరుతడి పంటలను వేసుకోవాలని తెలుపడానికి ముందుగానే జిల్లాలో చాలా మంది శనగ పంటను సాగు చేశారు. విత్తనాలు విత్తుకునే సమయంలో వర్షాలు సమృద్ధిగా కురవడంతో శనగ పంట సాగుకు భూములు అనుకూలంగా మారాయి. దీంతో నల్లరేగడి భూములు అధికంగా ఉన్నగాంధారి, సదాశివనగర్,జుక్కల్, మద్నూర్, బిచ్కుంద, తాడ్వాయి, పిట్లం, భిక్కనూరు, దోమకొండ, పెద్దకొడప్‌గల్, ఎల్లారెడ్డి, లింగంపేట్, రాజంపేట్ తదితర మండలాల్లో రైతులు శనగ పంటను సాగు చేస్తున్నారుశనగ పంటకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నది. శనగలతోపాటు, మార్కెట్‌లో శనగ పప్పు, శనగ పిండి, పుట్నాలకు గిరాకీ బాగున్నది. దీంతో రైతులు పండించిన శనగ మంచి ధర పలుకుతున్నది. శనగ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉండడంతో చాలా మంది రైతులు యాసంగిలో సాగు చేసేందుకు ఆసక్తి చూపారు.రైతులు సాగుచేస్తున్న శనగ పంట ప్రస్తుతం ఏపుగా పెరిగి రిబ్బలు కట్టి, పూత, కాత దశలో ఉన్నది. శనగ పంటకు వాతావరణం అనుకూలంగా ఉండడంతో రైతులు సంతోషపడుతున్నారు. ప్రస్తుతం సాగుభూముల్లో సరైన తేమ ఉండడంతో శనగ పంట ఏపుగా పెరుగుతుందని, గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం అధిక దిగుబడులు వస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# మూడు బిల్లులు అంత ఈజీ కాదు...

విజయవాడ: జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల బిల్లులను మార్పులు చేసి పెట్టడం ఇప్పట్లో సాధ్యమయ్యేలా కన్పించడం లేదు. న్యాయస్థానంలో ఉన్న ఈ కేసు విచారణ వాయిదా పడుతుండటంతో తాను అనుకున్న సమయానికి జగన్ కొత్త బిల్లులను పెట్టే అవకాశం లేదు. జగన్ ఇటీవల మూడు రాజధానుల బిల్లులతో పాటు, సీఆర్డీఏ రద్దు బిల్లును కూడా వెనక్కు తీసుకున్న సంగతి తెలిసిందే. వీటి స్థానంలో కొత్త బిల్లులను తెస్తామని అసెంబ్లీ సాక్షిగా జగన్ చెప్పారు. పాలనా వికేంద్రీకరణ బిల్లులను మార్పులు చేసి జగన్ తేనున్నారు. ఇప్పటికే అధికారులు, న్యాయనిపుణులతో కలిసి బిల్లుల రూపొందించే పనిలో ఉన్నారు.

బహుశ కొత్త ఏడాది కొత్త బిల్లులను అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టాలని జగన్ భావించారు. కానీ అది సాధ్యం అయ్యేటట్లు లేదు. మూడు రాజధానుల బిల్లులు, సీఆర్డీఏ రద్దు బిల్లులపై హైకోర్టులో ఇంకా విచారణ జరుగుతుండటమే ఇందుకు కారణం.మూడు రాజధానుల బిల్లులను, సీఆర్డీఏ రద్దు బిల్లులను ప్రభుత్వం వెనక్కు తీసుకున్న తర్వాత ఇక కోర్టులో విచారణ లేదన్నది న్యాయనిపుణుల అభిప్రాయం.

ఆ పిటీషన్లకు జీవోలను ప్రభుత్వం వెనక్కు తీసుకోవడంతోనే చెల్లకుండా పోయినట్లేనని చెబుతున్నారు. ఆ విచారణను క్లోజ్ చేస్తారని భావించారు. కానీ హైకోర్టులో మాత్రం ఇంకా మూడు రాజధానుల బిల్లులు, సీఆర్డీఏ రద్దుపై వాయిదాల పర్వం కొనసాగుతుంది. వాయిదాలతోనే.... తాజాగా ఈరోజు మూడు రాజధానుల బిల్లులు, సీఆర్డీఏ రద్దు బిల్లుపై విచారణను హైకోర్టు వచ్చే నెల 28వ తేదీకి వాయిదా వేసింది. మొత్తం 70కి పైగా దాఖలయిన పిటీషన్లను విచారించవలసి ఉందని హైకోర్టు తెలిపింది. ప్రభుత్వం చట్టాలను వెనక్కు తీసుకున్నా విచారణ ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాజధాని మాస్టర్ ప్లాన్ ను అమలు చేయాలని పిటీషనర్లు కోరా?. దీనిపై విచారించిన హైకోర్టు విచారణను వచ్చే నెల 28వ తేదీకి వాయిదా వేసింది. ఇక అప్పటి వరకూ కొత్త బిల్లులను జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం లేదు.

# యువతులపై తగ్గని అత్యాచారాలు..




**ఈ ఏడాది మరింత పెరిగిన హింస..**

మహిళలపై దాడులను నియంత్రించేందుకు దిశ చట్టాన్ని తీసుకువచ్చి ప్రత్యేక భద్రతా చర్యలు ప్రభుత్వం చేపడుతున్నా అరాచకాలు మాత్రం గణనీయంగా పెరుగుతూ రావడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా బాలికలపై లైంగిక హింసను అరికట్టేందుకు పోస్కోలాంటి కఠినమైన చట్టాలు ఉన్నప్పటికీ దాడులు ఏ మాత్రం తగ్గని పరిస్థితి కనిపిస్తోంది. ఈ ఏడాది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ విడుదల చేసిన క్రైం నివేదిక ఈ అంశాలను స్పష్టం చేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే మహిళలపై హింస 21శాతం పెరిగినట్లు స్పష్టమౌతోంది. 2020లో రాష్ట్రవ్యాప్తంగా 14,603 కేసులు నమోదుకాగా, ఈ ఏడాదిలో 17,736 కేసులు నమోదు కావడం మహిళలపై పెరిగిన హింసను వెల్లడిస్తోంది. 2019లో 15 వేల 665, 2018లో 14 వేల 338, 2017లో 14 వేల 813 కేసులు నమోదయ్యాయి. గడిచిన నాలుగేళ్లుగా గణాంకాలను పరిశీలిస్తే ప్రతి ఏటా మహిళలపై హింసా దాడులు పెరుగుతూ వస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. స్పందన కార్యక్రమంలో కూడా మహిళల హింసకు సంబంధించిన ఫిర్యాదులే అధికంగా వచ్చాయి. ప్రతి సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖ నిర్వహించే స్పందన కార్యక్రమంకు మొత్తం 1,63,033 అర్జీలు వస్తే రాగా వాటిలో 52శాతం మహిళలు ఇచ్చిన ఫిర్యాదులే ఉన్నాయి. ఆపదలో ఉన్న మహిళలను తక్షణం ఆదుకునేలా ప్రభుత్వం దిశ చట్టాన్ని తీసుకువచ్చింది. దిశకు ప్రజల నుంచి ముఖ్యంగా మహిళల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్నట్లు వెల్లడైంది. దిశ యాప్‌ను ఇప్పటి వరకు 97 లక్షల 41 వేల 943 మంది డౌన్లోడ్ చేసుకున్నారు గతంలో ఛార్జిషీట్‌ల నమోదుకు సంబంధించి సుదీర్ఘ సమయం పట్టేది. అయితే ఇప్పుడు పోలీస్ వ్యవస్థలో వచ్చిన మార్పులు టెక్నాలజీ సాయంతో కేవలం 42 రోజుల సమయంలోనే ఛార్జిషీట్లు దాఖలు చేసే పరిస్థితి ఏర్పడింది. ఇక ఆస్తుల సంబంధించిన కేసుల్లో 6 శాతం తగ్గుదల నమోదైంది. గతానికి భిన్నంగా పోలీస్ శాఖలో వచ్చిన మార్పులతో సామాన్యుడు స్వేచ్ఛగా పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదులు చేస్తున్నారని, దీంతో కేసుల సంఖ్య గణనీయంగా పెరిగాయని, అయినప్పటికీ గత ఏడాది కంటే 3 శాతం మాత్రమే కేసులు ఎక్కువ నమోదయ్యాయని అన్నారు. మొత్తం 45 వేల 440 కేసులకు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని డీజీపీ సవాంగ్ తెలిపారు.

# విజయనగరంలో 90 స్కూళ్లలో సీబీఎస్ఈ

విజయనగరం, : సర్కారు బడుల్లో చదివే విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. దీనికోసం విద్యా సంస్కరణలు చేస్తోంది. ఇప్పటికే నాడు?నేడు పనులతో ఊరి బడికి ఆధునిక హంగులు అద్దింది. ఆహ్లాదకరంగా తీర్చిదింది. తాజాగా సీబీఎస్ఈ సిలబస్ అమలుకు సన్నాహాలు చేస్తోంది. రానున్న విద్యా సంవత్సరం నుంచి సిలబస్ బోధించేలా కార్యా చరణ ప్రణాళికను రూపొందిస్తోంది. సీబీఎస్ఈ సిలబస్ అమలుకు జిల్లాలో 90 పాఠశాలలను ఎంపిక చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో నిరు పేద విద్యార్థులకు ఖరీదైన విద్య అందుబాటులోకి రానుంది. సీబీఎస్ఈ సిలబస్‌తో పది, ఇంటర్ పూర్తి చేస్తే జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో సత్తాచాటే అవకాశం దక్కుతుంది. ఈ విధానం ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వ, కొన్ని ప్రైవేటు విద్యా సంస్థల్లో అందుబాటులో ఉండగా... ప్రభుత్వ పాఠశాలల్లోనూ అమలుచేయాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సిలబస్ వల్ల విద్యార్థులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని విద్యావేత్తలు చెబుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం ప్రభుత్వ పాఠశాలల నుంచి దరఖాస్తులు వెళ్తున్నా యి. పాఠశాల విస్తీర్ణం రెండెకరాలకు పైబడి ఉన్నవాటికి తొలిప్రాధాన్యం కల్పిస్తున్నారు.ఇప్పటికే పూర్తి స్థాయిలో ఆంగ్ల మాధ్యమం ఉన్న కేజీబీవీ, మోడల్ స్కూల్స్, సంక్షేమ వసతి పాఠశాలలతో పాటు జిల్లాలోని తెలుగు, ఇంగ్లిష్ మాధ్యమాలున్న మరో 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా సీబీఎస్ఈ సిలబస్ అమలు చేయనున్నారు. వీటిలో వెయ్యి మంది పైబడి విద్యార్థులున్న రామభద్రపురం, మక్కువ, చీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. నూతన విద్యావిధానం అమలులోభాగంగా 3, 4, 5వ తరగతులను విలీనం చేసిన జొన్నవలస, పాంచాలి, బుడతనాపల్లి, మెట్టపల్లి, గంట్యాడ, బలిజిపేట, కుమరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. సీబీఎస్ఈ సిలబస్ అమలులో ఉన్న పాఠశాలల్లో బోధన అత్యాధునికంగా ఉంటుంది. విద్యాలయాల పర్యవేక్షణ బోర్డు పరిధిలో ఉంటుంది. ఆరో తరగతి నుంచే జేఈఈ, నీట్ లాంటి పోటీ పరీక్షల్లో రాణించేలా ప్రోత్సహిస్తారు. విద్యార్థి అభ్యసనా సామ ర్థ్యాలు పెంచేలా సిలబస్ ఉంటుంది. ప్రతి తరగతికి నిష్ణాతుడైన ఉపాధ్యాయుడు, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు, ఆటస్థలం ఉండటం వీటి ప్రత్యేకత. ప్రపంచ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించేలా బోధన సిలబస్‌లో ఇమిడి ఉంటుంది. విద్యార్థికి స్నేహపూర్వకంగా ఉంటుంది. కోర్సు నిర్మాణం ఒత్తిడిని ఎదుర్కోకుండా చేస్తుంది. పుస్తకాలు ఆసక్తికరంగా, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో రూపొందిస్తారు. ఉల్లాసభరితమైన విద్యాబోధన ఉంటుంది. పోటీ పరీక్షల్లో విద్యార్థుల మేధస్సుకు పదును పట్టేలా ఉంటాయి. యాంత్రిక విద్యకు దూరంగా ఉంటాయి. వాస్తవాలకు దగ్గరగా విద్యను బోధిస్తారు. పరీక్షల్లో ఉత్తీర్ణత శాతానికి ప్రాధా న్యం కల్పించరు. ఎంత నేర్చుకున్నారో పరీక్షించే విధంగా ప్రశ్న పత్రాలు రూపొందిస్తారు. ఫలితాలు అనుకూలంగా వస్తాయి. తక్కువ మంది పరీక్షల్లో విఫలమవుతారు. ఐఐటీ, ఎయిమ్స్ వంటి కేంద్రీకృత సంస్థ నుంచి భవిష్యత్ అధ్యయనాలను కొనసాగించాలను కుంటే సీబీఎస్ఈ పాఠ్యాంశాలు చాలా సహాయ పడతాయి. ఈ సంస్థల ప్రాథమిక పరీక్షలు సీబీఎస్ఈ ఆధ్వర్యంలో మాత్రమే నిర్వహిస్తారు. వచ్చే సంవత్సరంలో జిల్లాలో ప్రభుత్వ యాజమాన్య విద్యాలయాల్లో సీబీఎస్ఈ బోధన అమలుకు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకంటరీ ఎడ్యుకేషన్ అనుమతులు ఇచ్చింది. 2024-25 విద్యా సంవత్సరానికి సీబీఎస్ఈ సిలబస్‌తో పదోతరగతి పబ్లిక్ పరీక్షల్ని విద్యార్థులు రాసేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు.



# ప్రకాశం జిల్లాలో టీడీపీలో కొత్త టెన్షన్



ఒంగోలు, : ప్రకాశం జిల్లా టీడీపీలో కొత్త టెన్షన్ మొదలైందా..? సర్వే పేరు చెబితేనే ఉలిక్కి పడుతున్నారా? తమ పదవులు ఉంటాయో లేదోనని ఆందోళన చెందుతున్న నాయకులు ఎవరు? ఎమ్మెల్యేలను, ముఖ్య నేతలను కలవరపెట్టేలా చంద్రబాబు తీసుకున్న నిర్ణయం ఏంటి?గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రకాశం జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో నాలుగుచోట్ల టీడీపీ గెలిచింది. ఈ నలుగురిలో ఒకరు జారుకున్నా.. మిగిలిన వాళ్లంతా కలిసికట్టుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా టీడీపీలో ఆశించిన స్థాయిలో జోష్ లేదు. దీంతో పార్టీ పరిస్థితిని తెలుసుకునేందుకు ఎప్పటిలా సర్వే బృందాలను రంగంలోకి దించారట చంద్రబాబు. రాబిన్శర్మ బృందాన్ని ఫీల్డ్లోకి పంపారట. ఎన్నికలకు రెండున్నరేళ్ల సమయం ఉండగా పార్టీ అధినేత తీసుకున్న ఈ నిర్ణయంతో నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జుల్లో టెన్షన్ మొదలైందని సమాచారం.జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ పరిస్థితి.. ఎమ్మెల్యేలు.. ఇంఛార్జుల పనితీరు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపడుతున్న కార్యక్రమాలు.. అందరినీ కలుపుకొని వెళ్తున్నారా లేదా అనే అంశాలపై సర్వే నిర్వహిస్తున్నట్టు చెబుతున్నారు. జిల్లాలోని తూర్పు నియోజకవర్గాల్లో టీడీపీ కొంత బలంగా ఉన్నప్పటికీ.. పశ్చిమ నియోజకవర్గాల్లో ఆశించిన స్థాయిలో పుంజుకోవడం లేదన్నది పార్టీ వర్గాల అభిప్రాయం. అందుకే పశ్చిమ నియోజకవర్గాల్లో మరింత లోతుగా రాబిన్శర్మ టీమ్ సర్వే చేస్తున్నట్టు తెలుస్తోంది.కేవలం ప్రజల దగ్గరకే కాకుండా.. మేధావి వర్గాన్ని కూడా సర్వే బృందం కలిసి అభిప్రాయ సేకరణ చేస్తోందట. ఈ సర్వే ఫలితాల ఆధారంగానే వచ్చే ఎన్నికల్లో సీట్లను కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. ఇటీవల అసెంబ్లీలో జరిగిన పరిణామాలతో.. తిరిగి ముఖ్యమంత్రిగానే సభలో అడుగుపెడతానని శపథం చేసిన చంద్రబాబు.. ఈ విషయంపై చాలా సీరియస్గానే దృష్టిపెట్టినట్టు చెబుతున్నారు. జిల్లాలో నాలుగైదు నియోజకవర్గాలు మినహా మిగతా చోట్ల ఆశించిన స్థాయిలో పార్టీ బలంగా లేదన్న సంగతి సర్వే బృందాలకు అధిష్ఠానం చెప్పిందట. ప్రస్తుతం అక్కడ పరిస్థితులు.. ప్రత్యామ్నాయం ఆలోచిస్తే ఎలా ఉంటుంది అనేది కూడా ఆరా తీస్తున్నారట. పూర్తిస్థాయి ప్రజాభిప్రాయ సేకరణ వివరాలు వచ్చాక పలువురు టీడీపీ ఇంఛార్జులను మారుస్తారనే ప్రచారం ఉంది.జిల్లాలో చీరాల, కందుకూరులకు టీడీపీ ఇంఛార్జులు లేరు. అక్కడ ఎవరిని ఇంఛార్జ్లు చేస్తే.. పార్టీకి బలం చేకూరుతుందో కూడా ఆరా తీయమన్నట్టు సమాచారం. సర్వే అనంతరం అన్నిచోట్లా గెలుపు గుర్రాలకే బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నాయట. మరి.. రాబిన్శర్మ బృందం సర్వేలో పార్టీ బలోపేతానికి సూచించే అంశాలు టీడీపీకి ఎంత మేరకు వర్కవుట్ అవుతాయో.. ఎంతమంది కుర్చీలు కదులుతాయో చూడాలి.

# అటు..ఇటు కాకుండా.. అఖిల



కర్నూలు, : ఎందుకో మరి.. తెలుగుదేశం పార్టీ లో యాక్టివ్ గా లేని నేతల్లో భూమా అఖిలప్రియ ఒకరు. పార్టీ కార్యక్రమాల్లో అప్పుడప్పుడు పాల్గొంటున్నా ఆమె ఆళ్లగడ్డకే పరిమితమయ్యారు. తాను మాజీ మంత్రిని అన్న విషయాన్ని మర్చిపోయారు. పార్టీ అధినాయకత్వంతో భూమా అఖిలప్రియకు బాగా గ్యాప్ వచ్చినట్లు కనపడుతుంది. గత ఏడాది కాలంగా ఆమె చంద్రబాబును కలవలేదు. కలిసేందుకు కూడా ఇష్టపడటం లేదు. చంద్రబాబు ఇటీవల పార్టీ రాష్ట్ర కార్యాలయాలపై దాడులు జరిగాయని 36 గంటల దీక్ష చేస్తే అమరావతికి రాలేదు. కానీ తన నియోజకవర్గంలో టీడీపీ పక్షాన ఆందోళన నిర్వహించారు. అలాగే చంద్రబాబు ఇంటిపై ఎమ్మెల్యే జోగి రమేష్ కు దాడికి దిగినట్లు వార్తలు వచ్చినా భూమా అఖిలప్రియ స్పందించలేదు. ఇక చంద్రబాబు తన భార్య భువనేశ్వరిని అసెంబ్లీలో తూలనాడారని కన్నీళ్లు పెట్టుకున్నా అఖిలప్రియ రియాక్ట్ కాలేదు. పార్టీ అధినాయకత్వంతో భూమా అఖిలప్రియకు బాగా దూరం పెరిగినట్లు పార్టీ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి. ఇందుకు రెండు కారణాలు. తాను హైదరాబాద్ లో ఒక కిడ్నాప్ కేసులో అరెస్ట్ అయితే చంద్రబాబు కానీ, పార్టీ కాని తనకు అండగా నిలవలేదన్న ఆక్రోశం భూమా అఖిలప్రియలో కన్పిస్తుంది. అలాగే చంద్రబాబు ఏపీలో అరెస్టయిన వారిని ఇంటికి వెళ్లి ఓదార్చి వచ్చారు. కానీ తన విషయంలో పట్టించుకోలేదన్న ఆగ్రహంతో భూమా అఖిలప్రియ ఉన్నారు.

టిక్కెట్ల విషయంలోనూ... దీంతో పాటు తన కుటుంబానికి న్యాయం చేస్తానని చెప్పిన చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో కేవలం ఒక స్థానం మాత్రమే కేటాయిస్తానన్న సంకేతాలు పంపడం కూడా కోపానికి కారణమంటున్నారు.

ఆళ్లగడ్డ ఒక్కటే భూమా కుటుంబానికి దక్కుతుందట. నంద్యాల ముస్లింలకు గాని, భూమా కుటుంబానికి కాకుండా వేరే బలమైన కుటుంబానికి ఇవ్వాలన్న యోచనలో చంద్రబాబు ఉన్నారన్న ఉప్పందడంతో భూమా అఖిలప్రియ తనంతట తానే దూరంగా ఉంటున్నారట. టిక్కెట్లపై క్లారిటీ తెచ్చుకునేందుకే ఆళ్లగడ్డ నియోజకవర్గానికే పరిమితమై అక్కడ టీడీపీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

# వామ్మో.. జైల్లో కుక్కేస్తున్నారు

విశాఖపట్టణం, : విశాఖ సెంట్రల్ జైల్ ఒక విచిత్రమైన పరిస్థితి ని ఎదుర్కొంటోంది. సామర్థ్యాన్ని మించి ఖైదీలను భరిస్తోంది. జైల్ పూర్తి స్థాయి సామర్థ్యం 940 కాగా ప్రస్తుతం ఆ సంఖ్య 2100 దాటింది. నిజం. రెట్టింపు సామర్థ్యాన్ని భరించలేక ఇబ్బంది పడుతోంది. దీంతో సరైన వసతులు లేక ఖైదీలు బాత్ రూమ్ ల వద్ద క్యూ లు కడుతున్నట్టు సమాచారం? ఇంత మంది ఖైదీలు ఉండడానికి కారణం గంజా కి సంబంధించిన ఖైదీలు ఎక్కువ ఉండడమే. ప్రస్తుతం ఉన్న 2100 మంది ఖైదీలలో 350 మంది మాత్రమే శిక్ష పడ్డ ఖైదీలు అయితే మిగతా 1750 మంది రిమాండ్ ఖైదీలు, వారిలో గంజా నేరస్తులు 1300 మంది. దీంతో అదనపు బారెక్స్ నిర్మాణం కాకుండా మేము చేర్చుకోలేం అంటూ విశాఖ కేంద్ర కారాగారం చేతులెత్తేసిన అంశం ఇప్పుడు ఆసక్తిగా మారింది.విశాఖ కేంద్ర కారాగారం సామర్థ్యాన్ని మించిన ఖైదీలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. 100 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ కరాగారంలో 11 బారెక్స్ ఉన్నాయ్. ఇందులో శిక్ష పడ్డ ఖైదీలకు, రిమాండ్ ఖైదీలకు, మహిళా ఖైదీలుగా మూడు విభాగాలు చేసి 940 మందిని ఉంచే వసతులు మాత్రమే ఉన్నాయి? ఆ సామర్థ్యానికి తగిన వంట సామగ్రి, స్నానాలు, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు మాత్రమే ఉన్నాయి?కానీ ఇటీవల గడిచిన 4 నెలల కాలంలో ఖైదీల వరద సెంట్రల్ జైల్ ని తాకింది.ఒకవైపు ఆపరేషన్ పరివర్తన్ పేరుతో ఏజెన్సీ లో గంజా సాగును ధ్వంసం చేస్తోన్న స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో గంజా ఉత్పత్తి చేస్తోన్న వారితో పాటు అమ్ముతున్న వారు, రవాణా చేస్తోన్న వారు, వారికి సహకరిస్తోన్న వారిపై విపరీతంగా కేసులు నమోదు చేస్తున్నారు. దీంతో నిందితులను అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ కి పంపుతున్నారు. గంజా వ్యవహారంలో కేసు నమోదు చేసే ఎన్డీపీఎస్ చట్టాలు చాలా కటినంగా ఉంటాయ్. 20 కిలోల పైన గంజాయి ని కలిగి ఉంటే వారికి వెంటనే జ్యుడిషియల్ రిమాండ్ ఉంటుంది. ఆరు నెలల వరకు బెయిల్ దొరకడం గగనం. ఆ తర్వాత కూడా విచారణ సుదీర్ఘంగా ఉంటుంది. నేరం నిర్ధారణ అయితే సంవత్సరం నుంచి 10 సంవత్సరాల జైలు శిక్ష, 1000 నుంచి లక్ష వరకు అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అయితే పట్టుబడుతున్న వారిలో ఎక్కువమంది ఇతర రాష్ట్రాలకు చెందిన వాళ్ళు ఉండడంతో వాళ్ళు ఎక్కువ కాలం బెయిల్ రాక, బెయిలు వచ్చినా సరైన ష్యూరిటీలు పెట్టలేక ఇక్కడే రిమాండ్ ఖైదీలుగా ఇక్కడే ఉండిపోతున్నారు. ఇలాంటి వాళ్ళతోనే ప్రస్తుతం విశాఖ సెంట్రల్ జైల్ నిండిపోయి ఉంది.ఒక్క ఎస్ ఈ బీ నే కాకుండా శాంతిభద్రతల విభాగపు పోలీస్ లు కూడా తమ తనిఖీల్లో దొరుకుతున్న గంజా నేరస్తులను పెద్ద సంఖ్యలో అరెస్ట్ లు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కి పంపుతున్నారు. దీంతో జైల్ ఫుల్ అయి అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జైల్లో ఖైదీలకు వంట చేయాల్సింది కూడా కొందరు ఖైదీలే. పరివర్తనలో భాగంగా వంట వచ్చిన ఖైదీలు ఈ ప్రక్రియ లో పాలుపంచుకోవాలి. దీంతో వీళ్ళు తెల్లవారుజామున4 నుంచి పనులు ప్రారంభిస్తే తప్పవంట కార్యక్రమాలు రాత్రి 8 వరకు కొనసాగుతున్నాయని తెలుస్తోంది. గతంలో ఒక్కసారి చేసే వంటలు సామర్థ్యం రెట్టింపు కావడం, అవే వసతులు, అవే పాత్రలు కాబట్టి రెండు సార్లు చేయాల్సి వస్తోంది. అలాగే స్నానాల గదుల తో పాటు మరుగుదొడ్ల వద్ద కూడా పెద్ద ఎత్తున క్యూ లు కడుతున్నారని జైల్ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అదనపు బ్యారెక్ ల నిర్మాణం చేపట్టాల్సి వస్తుందని, లేదంటే ఇకపై ఖైదీలను ఇక్కడ ఉంచుకోలేమని చెపుతున్నారు. దీంతో అధికారులు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించారు.

# ఏపీలో అఖిల పక్షం మాట ఎక్కడ..

విశాఖపట్టణం,: అఖిలపక్షం.. దాదాపు ఏడేళ్ల నుంచి ఆంధ్రప్రదేశ్ లో అఖిలపక్షం మాట విన్పించడం లేదు. చంద్రబాబు 2019 కు ముందు మాత్రమే అఖిలపక్షాన్ని ఆహ్వానించారు. ఆ అఖిలపక్షానికి ప్రధాన పార్టీలు ఎవరూ హాజరు కాలేదు. ఇప్పుడు పవన్ కల్యాణ్ మరోసారి అఖిలపక్షం ప్రస్తావన తెచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తేవడానికి వైసీపీ ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. జగన్ ప్రభుత్వం మాత్రం అఖిలపక్షం ఏర్పాటు చేయాల్సిన అవసరం తమకు లేదంటుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపేందుకు తమ వంతు ప్రయత్నం తాము చేస్తామని చెబుతుంది. పవన్ కల్యాణ్, చంద్రబాబు మాత్రం అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేస్తున్నారు. ఢిల్లీ వెళితేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని పవన్ కల్యాణ్ గట్టిగా చెబుతున్నారు. కానీ జగన్ మాత్రం అఖిలపక్షం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా లేరు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజధాని నిర్ణయంపై కూడా అఖిలపక్షం ఏర్పాటు చేయలేదు. ఆయన సొంత నిర్ణయంతోనే రాజధానిని ప్రకటించారు. ఇక ప్రత్యేక హోదా కాకుండా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించినప్పుడు కూడా అఖిలపక్షం ఏర్పాటు చేయలేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో కొంత తేడా రావడంతో అప్పుడు హడావిడిగా అఖిలపక్షం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కానీ ఆ సమావేశాలకు జనసేన, వైసీపీ వంటి ముఖ్యపార్టీలే దుమ్మా కొట్టాయి. అఖిలపక్షం ఏర్పాటు వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీక రణ ఆగుతుందా? లేదా? అన్నది పక్కన పెడితే ఎవరు అధికారంలో ఉన్నా ఆల్ పార్టీ మీటింగ్ కు ముందుకు రారు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం తో ప్రధాన పార్టీలన్నీ లాలూచీ నడుపుతున్నాయి. తమ ప్రత్యర్థి పార్టీలను కలుపుకుని ఢిల్లీ వెళ్లేందుకు ఎవరూ ఇష్టపడటం లేదు. అప్పుడు చంద్రబాబు కాని. ఇప్పుడు జగన్ కాని. పొరుగున ఉన్న తమిళనాడు, కర్ణాటక, కేరళలో అఖిలపక్ష సమావేశాలను పెట్టి అక్కడి ప్రభుత్వాధినేతలు సమస్యను అందరిదిగా చూపుతున్నారు. కానీ ఏపీలో గత ఏడేళ్లుగా అది కొరవడిందనే చెప్పాలి.

# అందుకు వెలకట్టలేని మూల్యం చెల్లించాల్సి వస్తుంది జాగ్రత్త!



బీజింగ్: చైనా - అమెరికాల తత్సంబంధాలు దెబ్బతినడంలో తైవాన్ కీలకం కానుంది. గత కొంతకాలంగా తైవాన్ను ఆక్రమించుకునేందుకు చైనా తీవ్రంగా కృషి చేస్తున్న సంగతి తెలిసిందే. అమెరికా జోక్యాన్ని సహించలేని చైనా.. తైవాన్కు మద్ధతు తెల్పడం ద్వారా అమెరికా వెలకట్టలేని మూల్యం చెల్లించాల్సి వస్తుందని చైనా స్టేట్ కౌన్సిలర్, విదేశాంగ మంత్రి వాంగ్ యి మీడియా వేదికగా హెచ్చరించారు. తైవాన్ను తమ స్వంత భూభాగంగా ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలిస్తున్నట్లు చైనా ఈ సందర్భంగా పేర్కొంది. అంతేకాకుండా గత రెండేళ్లలో తన సార్వభౌమాధికారాన్ని నొక్కిచెప్పేందుకు తైవాన్ రాజధాని తైపీలో సైనిక, దౌత్యపరమైన ఒత్తిడిని పెంచింది కూడా. తైవాన్ స్వతంత్ర దళాలను ప్రోత్సహించడం ద్వారా దానిని అత్యంత ప్రమాదకరమైన స్థితిలోకి నెట్టడమే కాకుండా, అందుకు యూఎస్ వెలకట్టలేని మూల్యం చెల్లించాల్సి వస్తుందని వాంగ్ తాజాగా హెచ్చరించాడు. కాగా ఎటువంటి అధికారిక దౌత్య సంబంధాలు లేనప్పటికీ అటుచైనా, ఇటు అమెరికా దేశాలమధ్య తైవాన్ కీలకపాత్ర పోషిస్తోంది. ఐతే తైవాన్ ద్వీపం తమది స్వతంత్ర దేశమని, దాని స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాలను పరిరక్షించుకునేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది. మరోవైపు చైనా మాత్రం తమ భూభాగంలో కలవడం తప్ప తైవాన్కు వేరే మార్గం లేదని వాంగ్ తాజాగా ధీమా వ్యక్తం చేశాడు. ఐతే తైవాన్కు అంతర్జాతీయ మద్ధతుదారు, ఆయుధాల సరఫరాదారైన అమెరికా, తైవన్పై చైనా దాడి చేస్తే, తైవాన్ను రక్షించేందుకు సైనికంగా జోక్యం చేసుకుంటుందా లేదా అనే విషయంపై చాలా కాలంగా అమెరికా వ్యూహాత్మక ధోరణిని అనుసరిస్తోంది.

# 50 యూనిట్లు దాటితే.. కరెంట్ భారం



హైదరాబాద్, : రాష్ట్రంలో ఐదేళ్ల విరామం తర్వాత విద్యుత్ చార్జీలు పెంచేందుకు సిద్ధమవుతున్న రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు పేదలపై మాత్రం కరుణ చూపనున్నాయి. నెలకు 50 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే పేదల గృహాలకు చార్జీల పెంపు నుంచి మినహాయింపు ఇవ్వాలని డిస్కంలు నిర్ణయించినట్లు తెలిసింది. చివరిసారిగా ఉమ్మడి ఏపీలో 0?50 యూనిట్లలోపు గృహ వినియోగ విద్యుత్ చార్జీలు పెంచారు. గృహ కేటగిరీలో 0?50 యూనిట్లలోపు వినియోగానికి ఒక్కో యూనిట్కు రూ.1.45 పైసలు, 51?100 యూనిట్లలోపు వినియోగానికి రూ. 2.60 పైసలు, 101?200 యూనిట్ల వరకు వినియోగానికి రూ. 4.30 పైసల చొప్పున ప్రస్తుతం డిస్కంలు విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్నాయి.తాజాగా 0?50 యూనిట్లలోపు మినహా మిగిలిన అన్ని గ్రూపుల వినియోగదారుల విద్యుత్ చార్జీలు పెరగనున్నట్లు తెలిసింది. డిస్కంల నిర్ణయంతో 0?50 యూనిట్లలోపు వినియోగించే దాదాపు 40 లక్షల వరకు పేదల గృహాలకు ఊరట లభించనుందని అధికార వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో అన్ని కేటగిరీల విద్యుత్ కనెక్షన్లు కలిపి మొత్తం 1.64 కోట్లు ఉన్నాయి. అందులో 1.2 కోట్ల గృహ, 25 లక్షలు వ్యవసాయ, 15.6 లక్షల వాణిజ్య, 1.01 లక్షల పారిశ్రామిక, 2.8 లక్షల ఇతర కేటగిరీల కనెక్షన్లున్నాయి.నెలకు 51?100, 101?200 ఆపై యూనిట్లు వినియోగమయ్యే దాదాపు 80 లక్షల గృహాలకు సంబంధించిన విద్యుత్ చార్జీలను పెంచాలని డిస్కంలు నిర్ణయించినట్లు సమాచా రం. ఇతర రాష్ట్రాల్లో వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్న చార్జీలపై విద్యుత్ సంస్థలు అధ్యయనం చేశాయి.పలు రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రం లో గృహ, పరిశ్రమల కేటగిరీల చార్జీలు తక్కువగా ఉన్నట్లు నిర్ధారణకు వచ్చాయి. ఇతర రాష్ట్రాల్లోని విద్యుత్ చార్జీలను ప్రామాణికంగా తీసుకొని వాటికి మించకుండా రాష్ట్రంలోనూ చార్జీల పెంపు ను ప్రతిపాదించేందుకు సిద్ధమయ్యాయి. వివిధ కేటగిరీలు, వినియోగం ఆధారిత గ్రూపుల మధ్య ఉన్న భారీ వ్యత్యాసాలను సైతం డి స్కంలు కొంత వరకు తగ్గించి హేతుబద్ధీకరణ చేపట్టినట్లు తెలిసింది. గృహ కేటగిరీలో 101? 200 యూనిట్లు, ఆపై వినియోగ గ్రూపుల మధ్య ఉన్న తీవ్ర వ్యత్యాసాలను కాస్త తగ్గించనున్నారు. దీంతో మధ్యతరగతిపై ఈసారి విద్యుత్ చా ర్జీల భారం భారీగానే పడే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా వారి విద్యుత్ బిల్లులు దాదాపు రెట్టింపయ్యే అవకాశాలు న్నాయి. సగటున యూనిట్పై రూపాయి వరకు టారిఫ్ పెంచి ఈ ఆదాయ లోటును పూడ్చుకోవాలని డిస్కంలు భావిస్తున్నట్లు తెలిసింది. నిర్దేశిత గడువులోగా విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను డిస్కంలు సమర్పించని నేపథ్యంలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) సోమవారం ప్రత్యేక విచారణ నిర్వహించతలపెట్టింది. ఆలోగా విద్యుత్ టారిఫ్ ప్రతిపాదనలను డిస్కంలు సమర్పించవచ్చని తెలిసింది.

## అందరికి ధన్యవాదాలు

విజయవాడ: భవానీ దీక్షా మహోత్సవములు-2021 విజయవంతముగా ముగిసిన సందర్భంగా శనివారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు. ఆలయ పాలక మండలి చైర్మన్ పైలా సోమినాయుడు, ఆలయ కార్యనిర్వహణాధికారి డి.భ్రమరాంబచే ప్రెస్ మీట్ నిర్వహించబడినది. ఈ సందర్భముగా చైర్మన్, కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ భవానీ దీక్ష మహోత్సవములు విజయవంతముగా జరిపించుటకు సహకరించిన ప్రభుత్వ, గౌరవ దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, కలెక్టర్ కి,
ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ కి, రెవిన్యూ, పోలీసు, వైద్య, మునిసిపల్, అన్ని శాఖల సిబ్బందికి, దేవాదాయశాఖ మరియు ఆలయ సిబ్బందికి, మీడియా మిత్రులకు, భక్తులకు ప్రతి ఒక్కరికి ధన్య వాదములు తెలిపారు. భవానీ దీక్ష విరమణ సందర్భంగా శ్రీ అమ్మవారి దర్శనము చేసుకున్న భక్తుల సంఖ్యా మరియు ఆదాయ, వ్యయ వివరములు తెలియజేశారు. అనంతరం రాబోయే నూతన సంవత్సరం నందు కరోనా మహమ్మారి పూర్తిగా తొలగి పోయి ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీ అమ్మవారి, స్వామి వార్లను ప్రార్థిస్తున్నట్లు తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు

# నాన్ వెజ్ మేక..చికెన్ బిర్యానీ లేకపోతే ముద్ద ముట్టుకోదు!




### మధ్యప్రదేశ్ రైతు పొలంలో పుట్టిన మేక మూడేళ్లుగా ఆహారంగా చికెన్ బిర్యానీ మేకను చూసేందుకు వస్తున్న జనం

సాధారణంగా మేకలు శాకాహార జంతువులు. చెట్ల ఆకులు, అలమలు, చిరు ధాన్యాలు తిని బతుకుతాయి. అయితే, ఓ మేకకు మాత్రం చికిన్ బిర్యానీ లేనిదే ముద్ద దిగదు. మధ్యప్రదేశ్లోని దేవాస్ పట్టణ సమీపాన లోహారి గ్రామ రైతు రఫీఖ్ పెంచుతున్న మేక 'భూరి'కి మాత్రం రోజూ చికెన్ బిరియానీ ఉండాల్సిందే. ఆకులు, కొమ్మల వైపు కనీసం కన్నెత్తి కూడా చూడదు. ఈ విషయం తెలిసి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి జనం వస్తూ ఓ వింతలా ఈ మేకను చూసి పోతున్నారు.రైతు రఫీఖ్ పశు సంతతిలో ఆవులు, గేదెలు, మేకలు పెంచుతున్నారు. వీటిలో 'భూరి' ప్రత్యేకం. మాంసాహారమంటే తెగ ఇష్టపడే ఈ మేక.. చికెన్, మటన్, చేప, గుడ్లు ఏదైనా లటుక్కున తినేస్తుంది. చిన్నప్పటి నుంచి ఈ మేకను పెంచుకుంటున్నానని రఫీక్ చెప్పారు. 'ఈ మేక నా పొలంలోనే పుట్టింది.. దీనికి భూరి అని పేరు పెట్టాను... గత మూడేళ్లుగా మాంసాహారం తింటోంది.. భూరికి రోజూ చికెన్ బిర్యానీ కావాలి... దీనితో పాటు చేపలు, మటన్, బిర్యానీ, గుడ్డు వంటివి కూడా తింటుంది' అని తెలిపాడు. కాగా, కొద్ది నెలల కిందట ఓ మేక చేపలు తింటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. చేపల్ని కురుకురేల్లా నమిలేస్తున్న మేక వీడియోను ఎవరో సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అయ్యింది. అయితే, జన్యుపరమైన లక్షణాల వల్లే ఇలా కొన్నిసార్లు జరుగుతుందని పశు వైద్యులు పేర్కొంటున్నారు.

### శ్రీనగర్లో ఎన్కౌంటర్.. ముగ్గురు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్ : జమ్ముకశ్మీర్లో జరిగిన ఎన్కౌంటర్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. శ్రీనగర్ సమీపంలో ఉగ్రవాదులు న్నారనే సమాచారంతో రాత్రి స్థానిక పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా గాలింపు చేపట్టారు.ఈ సందర్భంగా పొద్దుపోయిన తర్వాత గాలింపు బృందాలపై ముష్కరులు కాల్పులు ప్రారంభిం చారు.

అప్రమత్తమైన భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు టెర్రరిస్టులు హతమయ్యారని కశ్మీర్ ఎఢఖ విజయ్ కుమార్ తెలిపారు. వారిలో ఒకరిని జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన సుహైల్ అహ్మద్ రాథర్గా గుర్తించామన్నారు. రెండు రోజుల వ్యవధిలో జమ్ముకశ్మీర్లో తొమ్మిది మంది ఉగ్రవాదులను భద్రతా దళాలు ఎన్కౌంటర్ చేశాయి. అయితే ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో యుద్ధ సామాగ్రి, ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.



## సోమేష్.. పొలిటికల్ ఎంట్రీ...?

హైదరాబాద్,: తెలంగాణ మాజీ సీఎస్ సోమేష్ కుమార్ పొలిటికల్ ఎంట్రీకి లైన్ క్లియర్ అయినట్టు కనిపిస్తోంది. ఆయన పెట్టుకున్న వీఆర్ఎస్‌కు డీవోపీటీ ఓకే చెప్పింది. ఎప్పటి నుంచో కేసీఆర్‌కు సన్నిహితంగా ఉన్న సోమేష్ కుమార్ ఇప్పుడు ఎలాంటి బాధ్యతలు తీసుకుంటారనే ఆసక్తి మాత్రమే ఉంది. ఈ మధ్య ఔరంగాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభలో తళుక్కున మెరిశారు మాజీ సీఎస్ సోమేష్ కుమార్. అప్పుడే తాను రాజకీయల్లోకి వస్తున్నాను బీఆర్ఎస్‌లో చేరబోతున్నాననే సంకేతాలు ఇచ్చారు. వస్తే ఆయనకు కేసీఆర్ ఎలాంటి బాధ్యతలు ఇస్తారు అనేది కీలకంగా మారింది. ఎన్నికల సంవత్సరం కాబట్టి ఉన్నత స్థానంలో పని చేసిన వ్యక్తి కాబట్టి ఆ దేశగానే ఆయనకు బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉందంటున్నాయి బీఆర్ఎస్ వర్గాలు సివిల్ సర్వెంట్‌గా ఆయన పదవీ కాలంలో 2023 డిసెంబర్ వరకు ఉంది. కానీ సర్వీస్ పూర్తి కాక ముందే వీఆర్ఎస్ తీసుకుంటున్నారు. వీఆర్ఎస్ తీసుకున్న తర్వాత ఆయన బీఆర్ఎస్‌కు సలహాదురుగానో.. లేదా ప్రభుత్వ సలహాదారుగానో ఉంటారని మరో వాదన ఉంది. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రత్యూష్ సిన్హా కమిటీ సిఫార్సుల మేరకు సోమేష్ కుమార్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. కానీ ఆయన క్యాట్‌ను ఆశ్రయించి తెలంగాణలో పని చేయడానికి అనుమతి తీసుకున్నారు. దీనిపైనే తెలంగాణ హైకోర్టులో కేసు నడిచింది. చాలా కాలం విచారణ తర్వాత ఆయన్ని ఏపీకి వెళ్లాల్సిందిగా కోర్టు తీర్పు ఇచ్చింది. కోర్టు తీర్పుతో ఈ ఏడాది జనవరి నుంచి ఏపీ కేడర్‌కు వెళ్లిపోయారు. అప్పుడే వీఆర్ఎస్ తీసుకుంటారని వార్తలు వచ్చాయి. అయినా ఏపీ వెళ్లి ఛార్జ్ తీసుకున్నారు. జనవరి 12న సీఎం జగన్‌ను కలిసి పోస్టింగ్ తీసుకున్నారు. అయితే రోజులు గడినప్పటికీ ఆ స్థాయికి తగ్గ పోస్టింగ్ ఇవ్వలేదు. ఇంతలో ఆయన వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీన్ని తాజాగా ఆమోదం లభించింది.



## అప్పర్ సీలేరు విస్తరణకు పర్యావరణ అనుమతి..



అమరావతి, : 2విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాలను పెంపొందించడంలో గణనీయ మైన అభివృద్ధి సాధించేలా జల విద్యుత్ విస్తరణ కోసం చేపట్టబోయే ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ పర్యావరణ అనుమతి ఇచ్చింది. దీంతో ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (ఏపీ జెన్‌కో) చిరకాల వాంఛ నెరవేరింది. దిగువ సీలేరు హైడ్రో పవర్ హౌస్ వద్ద 115 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్ల ఏర్పాటు-కు మార్గం సుగుమమైంది. ప్రస్తుతం ఇక్కడ 115 మెగావాట్ల సామర్థ్యంతో నాలుగు యూనిట్లు- పనిచేస్తుండగా తాజా అనుమతులతో 115 మెగావాట్ల సామర్థ్యం గల ఆరు యూనిట్లకు పెరగనుంది. అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని చింతూరు మండలం మోతు గుండెం వద్ద పవర్ కెనాల్ పనులను మెరుగుపర్చనున్నారు. ఈమేరకు కేంద్ర పర్యా వరణ, అటవీ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంపాక్ట్ అసెస్‌మెంట్ విభాగం నుండి ఏపీ జెన్‌కోకు అనుమతికి సంబంధించిన ఆదేశాలు అందాయి. ఏపీ జెన్‌కో 1978 నుండి అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు మండలం, మోతుగూడెం వద్ద గల సిలేరు కాంప్లెక్స్‌లో హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్‌ను నిర్వహిస్తోంది. ఇక్కడ స్థాపిత సామర్థం 4115 మెగావాట్లుగా ఉంది. పవర్ హౌస్ నిర్మాణ సమయంలో, భవిష్యత్తులో 115 మెగావాట్ల మరో రెండు యూనిట్లను ఏర్పాటు- చేయడానికి అవకాశం కల్పించేలా అప్పట్లోనే ఏర్పాట్లు చేశారు. ఇప్పుడు, ఏపీజెన్‌కో పీక్ -టైమ్ డిమాండ్‌ను తీర్చడానికి, ప్రీమియం ధరకు విద్యుత్ కొనుగోలును నివారించడానికి అదనపు యూనిట్ల నిర్మాణాన్ని చేపట్టింది. తద్వారా ఏపీ జెన్‌కోకి విద్యుత్, డబ్బు రెండూ ఆదా అవనున్నాయి.

అనుమతులు వచ్చింది ఇలా?..: ఏపీ జెన్‌కో ఇందుకోసం అవసరమైన పర్యావరణ క్లియరెన్స్ కోసం కేంద్రానికి దరఖాస్తు చేసి కేంద్ర పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ సూచించిన నిబంధనలను పూర్తి చేసింది. దీంతో పర్యావరణ ప్రభావ అంచనా (ఈఐఏ) అధ్యయనాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహించింది. ఈక్రమంలోనే గత ఏడాది ఫిబ్రవరి 27న ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఇప్పుడు, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఈఏడాది ఏప్రిల్ 24న ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతినిచ్చింది.

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ చేరుకునేలా?.: ఏపీ జెన్‌కోలో 2024 చివరి నాటికి రూ. 415 కోట్లతో ఈ పనులను పూర్తి చేయాలని లక్ష్యంతో ముందుకు సాగుతోందని ఇంధన శాఖ కార్యదర్శి, ట్రాన్స్‌కో సీఎండీ కే విజయానంద్ తెలిపారు. స్థానిక ప్రజలు మరియు చుట్టు-పక్కల గ్రామాల ప్రయోజనాల కోసం రూ. 11 కోట్ల వ్యయంతో పర్యావరణ పరిరక్షణకు కేంద్ర మంత్రిత్వ శాఖ పర్యావరణ నిర్వహణ ప్రణాళిక (ఈఎంపీ)ని అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతర పర్యవేక్షణ, ఇంధన శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి సహకారం వల్లే ఇన్ని ప్రధానమైన మైలురాళ్లు సాధించగలిగామని విజయానంద్ తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ అనేక రెట్లు- పెరిగిందని, 2023 ఏప్రిల్ 20న రికార్డు స్థాయిలో 247 మిలియన్ యూనిట్లకు (ఎంయూ) చేరుకుందని తెలిపారు. ఏప్రిల్-2023 నెలలో సగటు- విద్యుత్ వినియోగం 5 నుంచి 6 శాతం పెరిగిందని వివరించారు. రానున్న రోజుల్లో డిమాండ్ రోజుకు 250 ఎంయూలకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నామన్నారు. దిగువ సీలేరు వద్ద అదనంగా 2115 మెగావాట్ల జలవిద్యుత్తు భవిష్యత్తులో ఇంధన డిమాండ్‌ను తీర్చడానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. తక్కువ సమయంలోనే పూర్తి: దిగువ సిలేరు జలవిద్యుత్ ప్రాజెక్ట్‌లో అదనపు యూనిట్ల ఇన్‌స్టాల్ చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఇప్పటికే ఉన్నందున, తక్కువ సమయంలో పనులు పూర్తవుతాయని గురించి జెన్‌కో ఎండీ చక్రధర బాబు తెలిపారు. యూనిట్లను త్వరగా ప్రారంభించే అవకాశముందన్నారు. అదనపు యూనిట్లను అందించే కాంట్రాక్టర్ ఇప్పటికే అందుబాటు-లో ఉన్నందున, పనులను ఒకేసారి ప్రారంభించి వీలైనంత తక్కువ సమయంలో పూర్తి చేయవచ్చని తెలిపారు. దేశంలోని అత్యుత్తమ విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో ఒకటిగా పరిగణించబడుతున్న ఏపీ జెన్‌కోని బలోపేతం చేయడానికి తాము ఏ అవకాశాన్ని వదిలిపెట్టమని ఆయన స్పష్టంచేశారు. ఏపీ జెన్‌కో అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి మరియు పెరుగుతున్న ఇంధన డిమాండ్‌ను తీర్చడానికి సన్నద్ధంగా ఉందని పేర్కొంటూ, ఏపీ పవర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమి-టె-డ్ (ఏపీపీడీసీఎల్)-శ్రీ దామోదర సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ 2వ దశలో 800 మెగావాట్ల ప్రాజెక్ట్ ముఖ్యాంశాల గురించి వివరించారు. ఇక్కడ స్టేజ్-2గా చేపట్టిన 800 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన సూపర్‌క్రిటికల్ యూనిట్-3, మార్చి 10, 2023 నుండి పనిచేస్తోందన్నారు. యూనిట్ దాదాపు 16 ఎంయూ విద్యుత్‌తో రోజువారీ వినియోగానికి సహకరిస్తోందని, ఏపీ స్టేట్ గ్రిడ్ లో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ యూనిట్ ఏప్రిల్ 15, 2023న గరిష్టంగా 793 మెగావాట్ల లోడ్‌తో అత్యధికంగా 17.304 ఎంయూని ఉత్పత్తి చేసిందన్నారు. సూపర్ క్రిటికల్ యూనిట్‌గా ఉన్నందున, సబ్-క్రిటికల్ యూనిట్లతో పోలిస్తే విద్యుత్ ఉత్పత్తిలో ఇది అధిక సామర్థ్యం, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్)తో కార్బన్ ఉద్గారాలను తీవ్రంగా తగ్గించడంతో పాటు-ఆర్థికంగా ప్రయోజనకరంగా ఉంటు-ంది. 800 మెగావాట్ల డా. నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (డాక్టర్ ఎన్‌టిటిపిఎస్) ఒక నెలలో వినియోగంలోకి రాబోతోందని, యూనిట్ ప్రారంభించిన 3 నెలల తర్వాత వాణిజ్య కార్యకలాపాలు ఉంటాయని అన్నారు.

## సిటీలో మిడిల్ క్లాస్ కు దూరమేనా!

హైదరాబాద్: విశ్వ నగరంగా రూపుదిద్దుకుంటున్న భాగ్య నగరం.. అన్ని రంగాల్లో.. అన్ని వైపులా.. శరవేగంగా అభివృద్ధి చెందుతుండటంతో భూముల రేట్లు భారీగా పలుకుతున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే.. సామాన్యులు, మధ్య తరగతి ప్రజలు హైదరాబాద్‌లో గజం స్థలం కూడా కొనలేని పరిస్థితి నెలకొందనే టాక్ వినిపిస్తోంది.మళ్లీ వచ్చిన బిర్లా. నష్టాల నుంచి వీఐ గట్టెక్కేనా?ఎందుకంటే.. జూబ్లీహిల్స్ లాంటి ఏరియాలో యావరేజ్‌గా గజం స్థలం రేటు ఏకంగా 2 లక్షల 74 వేల 950 రూపాయలు చెబుతున్నారు. ఇది.. ప్రభుత్వం నిర్ణయించిన రేటు అనే విషయం మర్చిపోవద్దు. అంటే.. మార్కెట్ వ్యాల్యూ ఇంకెంతఉంటుందో ఊహించుకోవచ్చు. హైదరాబాద్‌లో ప్రస్తుతానికి ఇదే హయ్యస్ట్ రేట్ కావటం విశేషం. దీని ప్రకారం చూసుకుంటే

హైదరాబాద్ శివారు సదాశివపేట ప్రాంతంలో యావరేజ్‌గా గజం స్థలం ధర 14 వేల 850 రూపాయలుగా నమోదైంది. సిటీలోని 16 ప్రముఖ ప్రాంతాలతో పోల్చితే.. సదాశివపేటలోనే అతి తక్కువ రేటు.. అది కూడా దాదాపు 15 వేల రూపాయలు కావటం గమనించాల్సిన అంశం. జూబ్లీహిల్స్, సదాశివపేట కాకుండా మిగతా 14 ప్రాంతాల్లో యావరేజ్‌గా గజం ధర ఎలా ఉందో చూద్దాం. కోహెడలో 14 వేల 850. సంగారెడ్డిలో 15 వేల 750. కీసర మరియు అల్వాల్‌లో 19 వేల 350 చొప్పున పలుకుతోంది. తుర్కయంజాల్ మరియు బోడుప్పల్‌లో యావరేజ్‌గా గజం స్థలం ధర 32 వేల 850 రూపాయల చొప్పున చెబుతున్నారు.గాజుల రామారంలో 57 వేల 600, బండ్లగూడ జాగీర్‌లో 63 వేల రూపాయలు చెల్లించాలి. గండి మైసమ్మ మరియు నార్సింగిలో 73 వేల 350 రూపాయల చొప్పున డిమాండ్ నెలకొంది. కొండాపూర్‌లో 94 వేల 950 రూపాయలు పెడితే తప్ప గజం స్థలం రావట్లేదు.లింగంపల్లి, బడంగ్‌పేట్ ఏరియాల్లో యావరేజ్‌గా గజం స్థలం కావాలంటే.. 95 వేల 850 రూపాయల చొప్పున సమర్పించుకోవాలి. నల్లగండ్ల అనే ఏరియాలో 99 వేల 900 రూపాయలు ఇవ్వాలి. అంటే.. లక్ష రూపాయలకు 100 రూపాయలు మాత్రమే తక్కువన్న మాట.ఒక్క గజం స్థలం రేటే ఇంత ఉందంటే.. చిన్న ఇల్లయినా కట్టడానికి ఎంత ప్లేస్ కావాలో, దానికి ఎన్ని డబ్బులవుతాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందుకే మిడిల్ క్లాస్ పీపుల్.. హైదరాబాద్‌కి నలభై యాభై కిలోమీటర్ల దూరం వెళ్లి కొనుక్కుంటున్నారని రియల్ ఎస్టేట్ కంపెనీలు చెబుతున్నాయి.

## తెలుగు సీఎంలకు మహారాష్ట్ర ఫాలోయింగ్...

ముంబై,: తెలుగు రాష్ట్రాల సీఎంలకు మహారాష్ట్రలో ఎక్కువ ఫాలోయింగ్ ఉన్నట్లుగా కనిపిస్తోంది. కేసీఆర్ ప్రారంభించిన భారత రాష్ట్ర సమితిలో చేరేందుకు ప్రతీ వారం తెలంగాణ భవన్‌కు నేతలు వస్తున్నారు. ఇప్పటికి మహారాష్ట్రలో మూడు బహిరంగసభలు పెట్టి చాలా మందిని బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. అదే సమయంలో ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రధాని కావాలంటూ మహారాష్ట్ర నుంచే డిమాండ్ వినిపిస్తోంది. అందు కోసం సైకిల్ యాత్రలు చేస్తున్నారు. మహారాష్ట్ర నుంచి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలకు ఈ క్రేజ ఉండటం సహజంగానే అందర్నీ ఆశ్చర్య పరుస్తుంది. ఏపీ సీఎం జగన్ పై అభిమానం రాష్ట్రాల సరిహద్దులు దాటింది. ఓ మహారాష్ట్ర రైతు సీఎం జగన్ పై అభిమానంతో మహారాష్ట్ర నుంచి సైకిల్ యాత్రగా వచ్చాడు. ఆ రైతు పేరు కాకా సాహెబ్ లక్ష్మణ్ కాక్డే. మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లాకు చెందినవాడు. ఏపీ ముఖ్యమంత్రి జగన్ అన్నా, ఆయన విధానాలు అన్నా లక్ష్మణ్ కాక్డే ఎంతో అభిమానించేవాడు. దాంతో జగన్ ను ఎలాగైనా కలవాలని నిశ్చయించుకున్నాడు. రై ఈ నెల 17న మహారాష్ట్రలోని తన స్వస్థలం నుంచి ఓ సైకిల్ పై బయల్దేరాడు. 800 కిలోమీటర్లు సైకిల్ తొక్కుకుంటూ వచ్చి తాడేపల్లి చేరుకున్నాడు. రైతు కాక్డే జగన్ బొమ్మ ఉన్న టీషర్టును ధరించివచ్చారు. దానిపై కాబోయే ప్రధాని జగన్ అని రాసివుంది. జగన్ ప్రధాని అయితేనే దేశ ప్రజల సమస్యలు తీరుతాయని ఆయన నమ్మకం. సీఎం జగన్ కాక్డేను పిలిచి ఆప్యాయంగా మాట్లాడారు. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో కూడా పంచుకున్నారు. మరో వైపు మహారాష్ట్ర నుంచి భారత రాష్ట్ర సమితిలోకి చేరికలు ఉంటున్నాయి. మరే ఇతర రాష్ట్రం నుంచి వచ్చి చేరేవారు లేరు కానీ మహారాష్ట్ర నుంచి మాత్రం వారానికోసారి నేతలు వస్తున్నారు. చేరికల పరంపర కొనసాగుతూనే ఉన్నది. మహారాష్ట్ర చంద్రపూర్, గడ్చిరోలి జిల్లాలకు చెందిన, పలు రంగాల నేతలు, విద్యాధికు లు, నిపుణులు తెలంగాణ భవన్లో గులాబీ కండువా కప్పుకొని బీఆర్ఎస్ చేరారు. ఒక్క మహారాష్ట్ర నుంచే ఎందుకు వస్తున్నారు.. ఇతర రాష్ట్రాల నుంచి ఎందుకు రావడం లేదన్న విషయం పక్కన పెడితే.. మహారాష్ట్రలో బీఆర్ఎస్‌కు మంచి ఆదరణ ఉందని ఆ పార్టీ నేతలు నమ్ముతున్నారు.కేసీఆర్ దేశ ప్రధాని కావాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని వారి తరపున బీఆర్ఎస్ నేతలు రోజూ ప్రకటిస్తూనే ఉంటారు. కేసీఆర్ ప్రధాని కావాలనుకుంటున్నారని అలా నేరుగానే చెబుతారు. ఇప్పుడు ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి కూడా ప్రధాని పదవిపై ఆశలు పెట్టుకున్నట్లుగా కనిపిస్తున్నారని తాజా పరిణామాలు చూస్తున్నవారు అంటున్నారు. సీఎం జగన్ ప్రధాని కావాలనే స్లోగన్‌తో టీ షర్టు తో మహారాష్ట్ర వ్యక్తి వచ్చిన విషయాన్ని వైసీపీ సోషల్ మీడియా మొత్తం ఆ విషయాన్ని ట్రెండ్ చేసే ప్రయత్నం చేసింది. దీంతో ప్రధాని పదవిపై జగన్ ఆశపడ్డారని.. స్ట్రాటజీలు ప్రారంభించేశారని అంటున్నారు. ఇప్పటికే వైసీపీ నేతలు అనేక మంది జగన్ ప్రధానమంత్రి అవుతారని ప్రకటించారు. ప్రకటిస్తూనే ఉన్నారు. స్వయంగా మంత్రులు ఇలాంటి ప్రకటనలు చేసే వారిలో ఉన్నారు. వారంతా జగన్ ను మెప్పించేందుకు .. ఆయన మనసులో ఉన్న కోరికను ఇలా బహిరంగంగా చెబుతున్నారు.

### జేఈఈ మెయిన్ ఫలితాల్లో తెలుగు వెలుగులు

హైదరాబాద్: దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన జేఈఈ మెయిన్-2023 సెషన్-2 ఫలితాలు విడుదలయ్యాయి. ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు సత్తా చాటారు. జేఈఈ మెయిన్ సెషన్-2 ఫలితాల్లో ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన మలై కేడియా టాపర్‌గా నిలిచాడు. అలాగే హైదరాబాద్ విద్యార్థి సింగారపు వెంకట్ కౌండిన్య మొదటి ర్యాంక్ సాధించాడు. 300/300 మార్కులు స్కోర్ సాధించాడు. కౌండిన్య పాఠశాల విద్య నుంచి ఇంటర్ వరకు హైదరాబాద్‌లోని శ్రీచైతన్య విద్యా సంస్థల్లో చదివాడు. జూన్ 4న జరిగే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి ఐఐటీ బాంబేలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ చదువుతానని కౌండిన్య తెలిపాడు.జేఈఈ మెయిన్ ఫలితాల్లో నెల్లూరుకు చెందిన పి.లోహిత్ ఆదిత్యసాయి 2వ ర్యాంకు సాధించాడు. లోహిత్.. పాఠశాల విద్య నుంచి ఇంటర్ వరకు నెల్లూరులోని నారాయణ విద్యా సంస్థల్లో చదివాడు. జూన్ 4న జరిగే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ చదువుతానని లోహిత్ తెలిపాడు. లోహిత్ కుటుంబం నెల్లూరులోని లక్ష్మీపురంలో నివాసముంటోంది. తండ్రి శ్రీనివాసరావు సివిల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. తల్లి వరలక్ష్మి గృహిణి. ఇక హైదరాబాద్‌కు చెందిన మరో విద్యార్థి సాయి దుర్గారెడ్డి 6వ ర్యాంకు, అమలాపురానికి చెందిన కే.సాయినాథ్ శ్రీమంత 10వ ర్యాంకు కైవసం చేసుకున్నారు. ఆన్సర్ కీ సమయంలోనే కౌండిన్య, లోహిత్ 300/300 మార్కులు పొందిన సంగతి తెలిసిందే. మొదటి 10 ర్యాంకుల్లో నిలిచే అవకాశముందని నిపుణులు అంచనా వేయగా.. కౌండిన్య మొదటి ర్యాంకు, లోహిత్ 2వ ర్యాంకులో నిలిచారు.

## కొండ ఎక్కబోతున్న మెట్రో...



హైదరాబాద్ : శంషాబాద్ ఎయిర్ పోర్టు మెట్రోరైలు కొండెక్కబోతోంది! మీరు చదివింది నిజమే! కొండెక్కడమంటే, ప్రాజెక్టు అటకెక్కడమో, అందకుండా పోవడమో కాదు! విమానాశ్రయం వెళ్లే దారిలో ఎదురయ్యే రాజేంద్రనగర్ కొండపై నుంచి వెళ్లబోతోంది. అది కూడా 100 మీటర్లు కాదు 200 మీటర్లు కాదు. ఏకంగా 1.3 కిలోమీటర్లు గుట్టమీద జర్నీ చేయాలి. దీనికి సంబంధించిన అలైన్‌మెంటు సాధ్యాసాధ్యాలను మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎయిర్ పోర్ట్ మెట్రో చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద్ మోహన్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (రైల్వే) జైన్ గుప్తా, ఇతర సీనియర్ అధికారులతో కలిసి ఎన్వీఎస్ రెడ్డి తనిఖీ చేశారు.రాజేంద్రనగర్ కొండపై సుమారు 1.3 కి.మీ పొడవుగల మెట్రో అలైన్‌మెంట్. నిటారుగా ఉండే కొండలు, బండరాళ్లు, లోయలతో కొండపై మెట్రో వయాడక్ట్ నిర్మాణం చాలా కష్టమైన పని. నిటారుగా ఉండే వాలు, ఎత్తయిన బండరాళ్లను అధిరోహిస్తూ రైలు జర్నీ సాగాలి. ఈ క్రమంలోనే ప్రతిపాదిత ఎలైన్మెంటును పరిశీలించి, ఎండీ కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు

రాజేంద్రనగర్ కొండపై రైలు నడిచేందుకు తీసుకున్న నిర్ణయాలివే: మెట్రో అలైన్‌మెంట్, క్రాష్ బారియర్ మధ్య గ్యాప్ దాదాపు 18 అడుగులు మాత్రమే ఉంది. దాంతోపాటు డీప్ కటింగ్‌లో ఉన్నందున, వైపు ఎటువంటి బండరాళ్లు పడకుండా చూడాలి. తగిన బలం, ఎత్తుతో కూడిన రక్షణ బ్యారియర్లను అమర్చాలని నిర్ణయించారు. బౌల్డర్ స్టెబిలైజేషన్ పద్ధతులను నిపుణులతో సంప్రదించి చేయాలని భావించారు.ఏదైనా సంఘ విద్రోహ కార్యకలాపాల నుంచిమెట్రో వయాడక్ట్‌ను రక్షించడానికి ఎడమ వైపున రక్షిత ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆక్రమణలను నిరోధించడానికి పక్కనే ఉన్న ప్రైవేట్ ఆస్తుల నుంచి విమానాశ్రయ మెట్రో ప్రాంతాన్ని ఆక్రమణలు లేకుండా ఊఓఆంతో సంప్రదించి సరిహద్దు సర్వే రాళ్లను ఏర్పాటు చేయాలని డిసైడ్ చేశారు.రాతిని తొలగించే అవసరం లేకుండా, స్టబ్‌లు, తక్కువ ఎత్తు ఉన్న స్తంభాలపై మెట్రో వయాడక్ట్‌ను నిర్మించే అవకాశాన్ని పరిశీలించాలని ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థలోకి వర్షపు నీరు ప్రవహించేలా కొండపై నిర్మించిన తాత్కాలిక రహదారి లోయ పాయింట్ల వద్ద తగినంత వ్యాసార్థంతో కూడిన హ్యూమ్ పైపులతో క్రాస్ డ్రెయిన్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.కొండపై దాదాపు 300 మీటర్ల వరకు మిగిలిన విస్తీర్ణంలో తాత్కాలిక రహదారిని కొద్ది రోజుల్లో పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇదిలావుంటే ఇదే దారిలో మరో సవాల్- రాయదుర్గం స్టేషన్ నుంచి నానక్ రామ్‌గూడ జంక్షన్! ఈ రూట్లో ఇంజినీరింగ్? పరంగా అతి క్లిష్టం.ఈ ప్రాంతంలో మెట్రో సాంకేతిక సవాళ్లను ఎదుర్కొక తప్పదని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఇప్పటికే తెలిపారు. 21 మీటర్ల ఎత్తులో రాయదుర్గ్, మైండ్? స్పేస్? జంక్షన్?ను దాటడం ఒక పెద్ద సవాల్?తో కూడుకున్న విషయమని ఎన్వీఎస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ అడ్డంకిని అధిగమించేందుకు పరిష్కారంగా ప్రత్యేకమైన స్పాన్?ని అక్కడే నిర్మించేలా పరిశీలించినట్లు ఆయన గతంలోనే చెప్పారు. దాంతోపాటు తాజాగా మరో సవాల్ రాజేంద్రనగర్ కొండ రూపంలో ఎదురైంది. ఏది ఏమైనా, ఎన్ని అడ్డంకులు వచ్చినా విమానాశ్రయం వరకు మెట్రోని పరుగులు తీయించడమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయి!

## హైదరాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, : హైదరాబాద్ చింతల్ పరిసర ప్రాంతాల గుండా ప్రయాణించేవారికి ట్రాఫిక్ పోలీసులు ఓ సూచన చేశారు. చింతల్ మార్కెట్ వద్ద ట్విన్సు బాక్స్ కల్వర్టుపై జీహెచ్ఎంసీ పనుల కోసం నెల రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పత్రికా ప్రకటన ప్రకారం... జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జీహెచ్ఎంసీ నేటి నుంచి నెల రోజుల పాటు పనులు చేపట్టనుంది. ఈ క్రమంలోనే మే 28వ తేదీ వరకు ఆ ప్రాంతంలోని పలు మార్గాల్లో ట్రాఫిక్ ను మళ్లించారు. రద్దీని నివారించడానికి తిగిన ప్రత్యామ్నాయ రహదారులను ఉపయోగించాలని ప్రయాణికులకు అధికారులు సూచించారు. చింతల్ మెయిన్ రోడ్డు నుంచి పద్మానగర్ రింగ్ రోడ్డు వైపు ట్రాఫిక్ ఎల్లమ్మ దేవాలయం-ఎడమ వైపు-వాణి నగర్-కుత్బుల్లాపూర్ గ్రామం వద్ద మళ్లించబడుతుంది. పద్మానగర్ రింగ్ రోడ్డు నుంచి ట్రాఫిక్ ను మాణిక్య నగర్ కమాన్-ఢిల్లీ పబ్లిక్ స్కూల్-పాండు విగ్రహం – చింతల్ ప్రధాన రహదారిపై మళ్లిస్తారు. పద్మానగర్ రింగ్ రోడ్డు నుంచి వచ్చే ట్రాఫిక్ ఫైన్ చికెన్ మార్కెట్ – అంబేద్కర్ నగర్ రోడ్డు – అంబేద్కర్ విగ్రహం – కుడివైపు – రాంరెడ్డి నగర్ – రెయిన్ బో హైస్కూల్ ఐడీపీఎల్ మెయిన్ రోడ్డు వద్ద మళ్లించబడుతుంది. పనులు త్వరగా పూర్తి చేసేందుకు ప్రయాణికులు, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు. మే 18 వరకు మొత్తం 215 మంది ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని పార్కింగ్ స్థలాలు, సాధారణ ట్రాఫిక్ కోసం ప్రధాన మార్గాలు, స్టేడియంకు వెళ్లే మార్గాలతోపాటు స్టేడియం చుట్టుపక్కల ప్రాంతాలను కవర్ చేసే 8 సెక్టార్లలో పోలీసులు మోహరించారు. మ్యాచ్ కు వచ్చే క్రికెట్ అభిమానులు ఏక్ మినార్ మస్జిద్ రోడ్, స్టేడియం రోడ్ , హిందూ ఆఫీస్ రోడ్ నుండి స్టేడియంకు యాక్సెస్ రోడ్లలోకి చేరుకోవచ్చు. పార్కింగ్ స్థలాలు, వేదిక మార్గాల్లో ఎక్కడ ఇబ్బంది పడకుండా వాహన దారులకు కోసం 324 అనేక సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. పార్కింగ్ ప్రాంతాల్లోకి ఎవరు ముందుగా వస్తే వారి వాహనాలు అదే క్రమ పద్ధతిలో పార్క్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసారు.పార్కింగ్‌ను పార్కింగ్ రద్దీ నివారించడానికి, వేదికకు త్వరగా యాక్సెస్ చేయడానికి మెట్రో రైలు సేవలను కూడా ఉపయోగించుకునే అవకాశం కల్పించారు. ట్రాఫిక్ డైవర్షన్స్ ,అప్ డేట్స్ ఎప్పటికప్పుడు సమాచారం అందించేందు ఎఫ్ ఎమ్ సేవలను సైతం వినియోగించుకుంటున్నారు.హైదరాబాద్ ఎర్రగడ్డ మెట్రో స్టేషన్ సమీపంలో మూడు నెలల పాటు ట్రాఫిక్ అమలు చేయబోతున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటనను కూడా విడుదల చేశారు. మెట్రో స్టేషన్ వద్ద ఏజీ కాలనీ నుంచి లక్ష్మి కాంప్లెక్స్ వరకు నాలా పునర్నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ అధికారులు చేపడుతున్నారు. ఈ పనుల కారణంగా మూడు నెలల పాటు మెట్రో స్టేషన్ వద్ద ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ క్రమంలోనే మార్చి 28వ తేదీ నుంచి జూలై 28వ తేదీ వరకు 90 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. నాలా పనులు జరుగుతున్న ప్రాంతాల్లోని ట్రాఫిక్ అవసరాన్ని బట్టి డైవర్ట్ చేస్తామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

# ప్రయోగం.. అయోమయం


దండేపల్లి : ఇంటర్ కళాశాలల్లో ప్రయోగాలకు కావాల్సిన రసాయనాలు, కొత్త పరికరాలు సరఫరా చేయకపోవడంతో పరీక్షల సమయంలో కచ్చితమైన ఫలితాలు రాక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు. భౌతిక, రసాయన, జీవశాస్త్రం ఎంచుకున్న విద్యార్థులకు ప్రయోగాలు తప్పనిసరి. ఒక్కో పరీక్షకు 30 మార్కులు కేటాయిస్తారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ప్రయోగ పరీక్షల్లో ప్రతిభను చాటుకొని మార్కులు తెచ్చుకోవాలి. రసాయనాలు, పరికరాల కొరతతో ఎన్నిసార్లు ప్రయోగాలు చేసినా ఫలితాలు సక్రమంగా రావడం లేదని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వచ్చే నెల మొదటి వారంలో ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే ప్రయోగాలు సజావుగా సాగుతాయని ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు కోరుతున్నారు. కరోనా విజృంభణతో రెండేళ్లుగా ప్రయోగ పరీక్షలకు అవసరమయ్యే రసాయనాలు, పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలకు పంపిణీ చేయడం లేదు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండే గ్రామీణ ప్రాంతాల్లోని కళాశాలల్లో మూడు, నాలుగేళ్లుగా అందడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. ప్రయోగాల్లో ప్రధానంగా అవసరమయ్యే బ్యూరెటు, పిప్పెటు, కోనికల్ గ్లాసు, బీకర్ తదితర పరికరాలు కొన్ని కళాశాలల్లో ఉపయోగించడానికి వీల్లేనట్లుగా మారాయి. రసాయనాల్లో తాజాగా ఉంచాల్సిన హైడ్రోక్లోరిక్ ఆమ్లం, సల్ఫ్యూరిక్ ఆమ్లం, నత్రికామ్లం అందుబాటులో లేవు. జీవ, వృక్ష శాస్త్రాలకు సంబంధించి క్రొమటోగ్రఫీల్వలో



ఎసిటోన్, ఇథైల్ ఆల్కహాల్, నాఫ్తలీన్, పెట్రోలియం ఈథర్ ముఖ్యమైనవి. భౌతిక, రసాయన శాస్త్రాల ప్రయోగాల్లోనూ ఇవి ఉపయోగపడతాయి. ఆయా ఆమ్లాల సీసాల బిరడాలను ఒకసారి తీస్తే మరోసారి ప్రయోగానికి పనికిరావు. అలాంటిది ఏళ్ల తరబడి కొత్త రసాయనాలు అందకపోతే ప్రయోగాలు చేయడం ఎలా అని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఒక్కో జూనియర్ కళాశాలకు ప్రయోగాల నిర్వహణ నిమిత్తం రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు మంజూరు చేసేది. ఆ నిధులతో రసాయనాలు, పరికరాలు, కొనుగోలు చేసుకునేందుకు అవకాశముండేది. కరోనా తీవ్రత ప్రారంభమైనప్పటి నుంచి ఆ నిధులు విడుదల చేయడం లేదు. దీంతో ప్రిన్సిపాళ్లే చిన్నచిన్న పరికరాలు సొంత డబ్బులతో కొనుగోలు చేస్తూ అరకొర పరీక్షలు నిర్వహించి చేతులు దులుపుకొంటున్నారు.

# యువత చూపు అనుబంధం వైపు

ఆదిలాబాద్: సాధారణంగా పల్లెటూళ్లలో ఎక్కువగా వ్యవసాయ కుటుంబాలే కనిపిస్తాయి. తాతల కాలం నుంచి మూసధోరణిలో పంటలు సాగు చేస్తే నష్టాలు తప్ప లాభాలు ఆశించడం కష్టమే అవుతుంది. అలాగని నూతన విధానాలలో సాగు చేసినా ఒక్కోసారి ప్రకృతి సహకరించకపోతే పెట్టుబడులు కూడా చేతికందని పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే నేటి యువత తమకున్న వ్యవసాయ భూములలోనే పంటల సాగుతో పాటు వాటికి అనుబంధ రంగాలను ఎంచుకుంటున్నారు. ఎలాంటి పరిస్థితులలోనైనా పంటలు దిగుబడులు రాకనో.. మద్దతు ధర లభించకనో నష్టపోతే అనుబంధంతో కాస్త గట్టెక్కవచ్చని వారు ఈ వైపు అడుగులు వేస్తున్నారు. ఈ చిత్రంలో ఆవులకు మేత వేస్తున్నది లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన భోజన్న. ఈయన నాలుగేళ్ల కిందటి వరకు లోకేశ్వరంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో భాగస్వామిగా ఉంటూ పాఠాలు చెప్పేవారు. రెండేళ్ల కింద కరోనా రావడంతో పాఠశాల మూతపడి చేతికి పని లేకుండా పోయింది. దీంతో కేవలం వ్యవసాయంతో కుటుంబాన్ని పోషించడం కష్టమని భావించిన భోజన్న ఒక్కొక్కటిగా నాలుగు జెర్సీ, గిర్ ఆవులను సేకరించారు. వాటి కోసం ఉపాధి పథకాన్ని ఉపయోగించుకుని షెడ్డును నిర్మించారు. ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు వాటి బాగోగులు చూసుకుంటూ వ్యవసాయం చేసుకుంటున్నానని, ప్రస్తుతం రోజుకు 25-30 లీటర్ల పాలు విక్రయిస్తున్నట్లు ఆయన వివరించారు. తగు జాగ్రత్తలు తీసుకుంటే గేదెల పెంపకం కన్నా ఆవుల పెంపకం సులభం.. లాభదాయకమని తెలిపారు. లోకేశ్వరం గ్రామానికి చెందిన కొత్తపల్లి విఠల్, శంకర్ ఇద్దరు అన్నదమ్ములు.



శంకర్ ఆర్మీలో పనిచేసి ఇటీవల విరమణ పొందారు. విఠల్ తమకున్న మూడెకరాలలో వరి సాగు చేస్తూ చిన్న పాటి దుకాణాన్ని నిర్వహించేవాడు. శంకర్ విరమణ పొందాక అన్నదమ్ములు ఇద్దరూ ఆలోచించి అనుబంధం వైపు అడుగులేశారు. తమ భూమిలో చేపల చెరువును తవ్వించి అందులో వేయి కొరమీను చేపపిల్లలను పెంచుతున్నారు. వాటికి తోడు మరో అర ఎకరంలో పశుగ్రాసం నాటారు. త్వరలో గొర్రెలు తీసుకు వచ్చి ఇక్కడే షెడ్డు వేసి పెంపకం చేపట్టనున్నట్లు వారు వివరించారు. ప్రస్తుతం చేపల చెరువు, పిల్లలు, దాణా కోసం దాదాపు రూ.2 లక్షలు ఖర్చు చేసినట్లు వివరించారు. కేవలం పంటల సాగుతో బతకడం కష్టమేనని, ఇలా తోడు ఉంటేనే లాభాలు వస్తాయని వారు తెలిపారు. మండలంలో ఇలా బిలోలి, బాగాపూర్, గొడిసెర తదితర గ్రామాలలోనూ పలువురు యువకులు చెరువులు తవ్వి చేప పిల్లల పెంపకం చేపడుతున్నారు.

# మత్స్యకారులకు బీమా భరోసా

## పీఎంఎంఎస్‌వైకి దరఖాస్తుల ఆహ్వానం



ఆదిలాబాద్: మత్స్యకారుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండ గా నిలుస్తున్నాయి. ప్రమాదవశాత్తు మృత్యువాత పడిన కార్మికుల కుటుంబాలు రోడ్డున పడకుండా కేంద్ర ప్రభుత్వం జాతీయ మత్స్యకారుల అభివృద్ధి బోర్డు ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన(పీఎంఎంఎస్‌వై) ప్రమాద బీమా పథకాన్ని తీసుకొచ్చింది. గ్రూపు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీం(జీఏఐఎస్) కింద బీమా వర్తింపజేసేందుకు ప్రీమియం మొత్తాన్ని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయి. ఉమ్మడి జిల్లాలో 434 మత్స్య సహకార సంఘాలు ఉన్నాయి. వాటిలో 47,688 మంది సభ్యులు ఉన్నారు. పీఎంఎంఎస్‌వై పథకం ద్వారా వీరికి ప్రమాద బీమా వర్తిస్తుంది. రోడ్డు, రైల్వే, సముద్రం, నీటి వనరుల్లో మునిగినా, గల్లంతయినా బీమా వర్తిస్తుంది. అగ్ని, విషపూరిత పదార్థాల కారణంగా చనిపోయినా, పిడుగుపాటు, విద్యుదాఘాతానికి గురైనా, మిషనరీతో పని చేస్తున్నప్పుడు ప్రమాదం జరిగినా, హత్యకు గురైనా, ఎత్తునుంచి పడిపోయినా, పాము, తేలుకాటు, ఏదైనా జంతువు వల్ల గాయం కారణంగా మరణించినా, వైకల్యం పొందినా బీమా వర్తిస్తుంది. చెరువులు, కుంటలు, జలాశయాలు, నదుల్లో చేపలు పట్టేందుకు మత్స్యకారులు వెళ్తుంటారు. ఆ సమయంలో కాళ్లకు వల చుట్టుకొని మృతిచెందితే రూ.5లక్షల వరకు బీమా వచ్చేది. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఈ పథకంతో మత్స్యకారులు ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత వైకల్యం పొందినా వారి కుటుంబాలకు రూ.5 లక్షలు బీమా పరిహారం వస్తుంది. ఒకవేళ ప్రమా దానికి గురై ఆసుపత్రిలో చేరితే రూ.25 వేలు అందుతాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా పథకానికి మత్స్యకారులు, మహిళా వృత్తిదారులు, చేపల పెంపకందారులు, మత్స్య సంబంధిత అనుబంధ పనులు చేసేవారు అర్హులు. వయస్సు 18 ఏళ్ల నుంచి 70 ఏళ్లలోపు ఉండాలి. ఈ ఏడాది జులై 25 వరకు దరఖాస్తుకు అవకాశం ఉంది. ఈ ఏడాది జులై 25 వరకు మత్స్యకారులు బీమా నమోదుకు గడువు ఉంది. సకాలంలో దరఖాస్తు చేసుకోవాలి. మత్స్య సహకార సంఘాల్లో సభ్యత్వం ఉన్నవారితోపాటు నామినీకి సంబంధించిన ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా వివరాలను దరఖాస్తుతో జతపర్చాలి. వచ్చిన దరఖాస్తులను ఎన్ఎఫ్‌డీబీ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తాం.

# నీటి విడుదల షెడ్యూల్‌లో మార్పులు

## సాగర్ నీటి సరఫరాపై రెండు రాష్ట్రాల ఇంజినీర్ల సమావేశం



ఖమ్మం :ఎన్నెస్పీ ఎడమ కాలువ కింద ఖమ్మం జిల్లా నుంచి కృష్ణా జిల్లా ఆయకట్టుకు సాగు నీటి సరఫరా అంశంపై తెలుగు రాష్ట్రాల ఇంజినీరింగ్ అధికారుల సమన్వయ సమావేశం ఖమ్మంలోని నీటిపారుదల శాఖ సీఈ కార్యాలయంలో జరిగింది. కొన్నిరోజులుగా ఏపీలోని జగ్గయ్యపేట, నందిగామ, నూజివీడు నియోజకవర్గాల్లోని ఆయకట్టుకు సాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని అక్కడి ఎమ్మెల్యేలు ఖమ్మం సీఈ శంకర్‌నాయక్‌ను ఫోన్‌లో పలుమార్లు సంప్రదించారు. నిబంధనల మేరకు ఏపీ ఆయకట్టుకు రావాల్సిన సాగునీటిని అందించాలని కోరారు. ఈక్రమంలో సమావేశమైన తెలంగాణ ఇంజినీర్లతో ఏపీ ఇంజినీర్లు మాట్లాడుతూ ఎగువ ఖమ్మం జిల్లాలో ఎక్కువగా నీరు వాడుతున్నారని, కృష్ణా జిల్లాలో ఆయకట్టుకు నీరు అందటం లేదని తెలిపారు. నల్గొండ జిల్లాలో మూడునెలల క్రితం ఎడమ ప్రధాన కాల్వ 32 కి.మీ.వద్ద తెగిపోయిందని చెప్పారు. తాత్కాలిక మరమ్మతులు అనంతరం తక్కువ స్థాయిలో నీరు విడుదల చేస్తున్నారన్నారని.. అందుకే ఆయకట్టు చివరి వరకు నీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఖమ్మం సీఈ వివరించారు. పాలేరు రిజర్వాయర్ వరకు 5 నుంచి 6 వేల క్యూసెక్కులకు 3 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తోందని తెలిపారు. నీటి విడుదల పెంచాలని నల్గొండ, సూర్యాపేటలోని నీటిపారుదల శాఖ సీఈలతో ఖమ్మం సీఈ ఫోన్‌లో మాట్లాడారు. నాలుగు రోజుల తర్వాత నీటి సరఫరా పెంచేందుకు వారు అంగీకరించారు. ప్రస్తుతం పాలేరు నీటిమట్టం 15 అడుగులు మాత్రమే ఉన్నందున దిగువకు నీటి విడుదల నిలిపేసి మూడు రోజుల్లో పాలేరు రిజర్వాయర్‌ను పూర్తిగా నింపాలని నిర్ణయించారు. పాలేరు నుంచి దిగువకు ఖమ్మం, కృష్ణా జిల్లాల్లోని ఆయకట్టుకు రెండు తడుల నీరిచ్చారు. ఆరు తడులు ఇవ్వాల్సి ఉంది. ఆయకట్టుకు నీటి సరఫరా మెరుగుపరిచేందుకు షెడ్యూల్‌లో మార్పులు చేశారు.లి పాలేరు రిజర్వాయర్ నుంచి ఖమ్మం జిల్లా సరిహద్దులో కుంచపర్తి వద్ద 21 ఎంబీసీ కాలువ 102 కి.మీ. వరకు నిరంతరాయంగా నీరు విడుదల చేయాలని నిర్ణయించారు. బోనకల్లు బ్రాంచి కాలువ కింద ఆయకట్టుకు, ఏపీలోని ఆయకట్టుకు 7 రోజులు నీరు సరఫరా సమయంలో మిగతా కాలువలు మూసేస్తారు. ఆ తర్వాత మధిర బ్రాంచి కాలువ, నందిగామ బ్రాంచి కాలువ, మంగాపురం మేజర్ సహా ఇతర కాలువకు 7 రోజులు నీరు అందిస్తారు.

# వాహన రద్దీ.. నియంత్రణకు ఇబ్బంది

ఆదిలాబాద్ : జిల్లాలో పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్యకు అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థ అభివృద్ధి కాకపోవటం ఇబ్బందికరంగా మారింది. ఆదిలాబాద్ జిల్లా జనాభా 7,08,972 ఉండగా, ఇందులో ఆదిలాబాద్ పట్టణ జనాభా 1,26,694 వరకు ఉంది. జిల్లాలో ఇప్పటి వరకు 2,01,372 వివిధ రకాల వాహనాలు రహదారులపై తిరుగుతు న్నాయి. వీటికి తోడు నెలకు కనీసం 1,500 కొత్త వాహనాలు వచ్చి చేరుతున్నాయి. జిల్లా లో ఒకే ఒక్క ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఆదిలాబాద్‌లో ఉంది. ఇందులోనూ పూర్తి స్థాయి సిబ్బంది లేరు. ట్రాఫిక్ నియంత్రణ తలకు మించిన భారంగా మారింది. పోలీసు పరిశోధన అభివృద్ధి మండలి(బీపీఆర్‌డీ) లెక్కల ప్రకారం ప్రతి ఏడు వందల మందికి ఒకరు ట్రాఫిక్ సిబ్బంది ఉండాలి. ఈ లెక్కన ఆదిలాబాద్‌లో జనాభాను లెక్కేసుకున్నా 180 మంది ఉండాలి. కానీ ప్రస్తుతం కేవలం 46 మంది మాత్రమే ఉన్నారు. ఆదిలాబాద్ పట్టణంలో దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన ఒకే ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఉంది. గ్రేడ్ వన్ పురపాలక సంఘంగా ఉన్న ఆదిలాబాద్ పట్టణంలో ప్రతి ఏడాది జనాభా పెరుగుదలతో పాటు వాహనాల సంఖ్య కూడా అత్యధికంగా పెరుగుతూ రహదారులపై రద్దీ అత్యధికంగా ఉంటోంది. జిల్లా కేంద్రంలో అత్యధిక రద్దీ ఉండే కూడళ్లు పన్నెండుకు పైగా ఉన్నాయి.



ఈ కూడళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రించటానికి 46 మంది ట్రాఫిక్ పోలీసులు మాత్రమే ఉన్నారు. జిల్లా కేంద్రానికి వీఐపీల తాకిడి సైతం ఎక్కువగా ఉంటుంది. వారి బందోబస్తును సివిల్ పోలీసులతో కలిసి వీరు కూడా చేపట్టాల్సి వస్తోంది. మరో పక్క రహదారి నిబంధనలు పాటించని వారికి ఈ-చలానా జరిమానాలు విధించటానికి ఎక్కువ మంది చిత్రాలు తీయటంతోనే సరిపెట్టుకుంటున్నారు. దీంతో పట్టణంలో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. జిల్లాలో ఉన్న ఏకైక ట్రాఫిక్ పోలీసు స్టేషన్ అయిన ఆదిలాబాద్ స్టేషన్‌లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. సీఐ, ఎస్ఐ, ఏఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా లేకున్నా ట్రాఫిక్‌ను నియంత్రించటంలో ప్రధాన పాత్ర పోషించే కానిస్టేబుళ్ల పోస్టులు సగం ఖాళీగానే ఉన్నాయి.

# దేవుడి మాన్యం.. అన్యాక్రాంతం!

మెదక్, : కబ్జాకు కాదేది అనర్హం. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు.. అక్రమార్కుల కళ్లు వాటిపై పడుతున్నాయి. రాత్రికి రాత్రే స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయి. ప్రభుత్వ స్థలాల కబ్జాకు లెక్కలేదు. చివరకు దేవుడి మాన్యాలనూ వదలడం లేదు. అధికారికంగా ఆలయ భూములని గుర్తించినా రక్షణకు చర్యలు శూన్యం. జిల్లాలోని 21 మండలాలు, నాలుగు పురపాలికల్లో దేవాదాయ ధర్మదాయ శాఖకు చెందిన 85 ఆలయాలు ఉన్నాయి. వాటి పరిధిలో వందలాది ఎకరాలు ఉన్నాయి. పాలకవర్గాలు, ఆలయ నిర్వాహకులు సరిగా లేక భూములు పరులకు ధారాదత్తమవుతున్నాయి. ప్రస్తుతం ఆయా స్థలాల ధర రూ.లక్షల్లో పలుకుతోంది. ఇదే అదనుగా కబ్జాదారులు ఆలయ భూముల అక్రమణకు పాల్పడుతున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తూతూమంత్రం తనిఖీలు చేసి చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. హవేలిఘనపూర్ మండలం కూచన్‌పల్లిలో ఉన్న వెంకటేశ్వర ఆలయానికి సంబంధించి 38 ఎకరాలకు ప్రతి ఏటా వానాకాలంలో వేలం నిర్వహించి రైతులకు కౌలుకు ఇస్తారు. గతంలో భూములు ఆక్రమణకు గురవగా పాలనాధికారికి దృష్టికి వెళ్లడంతో అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హవేలిఘనపూర్‌లోని రాజరాజేశ్వరాలయ భూమిలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు యత్నించగా గ్రామస్థుల ఫిర్యాదు మేరకు పనులు నిలిపివేశారు. మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో సర్వే నం.338లో ఉన్న 8.16 ఎకరాలు హనుమాన్ ఆలయ భూమిని ఓ వెంచరు నిర్వాహకులు కబ్జాచేసి ప్లాట్లుగా చేసి అమ్మేశారు. లింగారెడ్డిపేటలో రాజరాజేశ్వరస్వామి



ఆలయానికి చెందిన భూమి సర్వే నం.205లో 5.25 ఎకరాలు ఉండగా ఆక్రమణకు గురైంది. పలువురు ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయమై దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుధాకర్‌ను వివరణ కోరగా.. కబ్జాకు గురైనట్లు ఫిర్యాదు రాగానే తహసీల్దార్లకు లేఖ రాస్తున్నామని తెలిపారు. సదరు స్థలాల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నామని స్పష్టంచేశారు. మెదక్‌లోని చర్లపల్లి స్వామి ఆలయ భూములు ఆక్రమణకు గురయ్యాయి. వీటిల్లో ఏకంగా కాలనీలు వెలిశాయి. వేణుగోపాల స్వామి ఆలయానికి చెందిన భూములు వెంకట్రావునగర్ కాలనీలో ఉన్నాయి. సర్వే నం.1128లోని 1.03 ఎకరాలలో బిగించిన సూచికలు తొలగించి కబ్జాకు యత్నించారు. దీనిపై నిర్వాహకులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అధికారులు సర్వే చేపట్టి వదిలేశారు.


# ఆరోగ్యం పంచేలా.. అవగాహన పెంచేలా..!

# జిల్లాలో సిద్ధమవుతున్న యోగా కేంద్రాలు



నిర్మల్ :ఉరుకులు పరుగుల జీవితం, పెరుగుతున్న పోటీ, వేళాపాళాలేని భోజనం.. వెరసి అనారోగ్య సమస్యలు షరామామూలే అన్నట్లుగా పరిస్థితి మారింది. దీంతో ఆసుపత్రులను ఆశ్రయించక తప్పటంలేదు. ఆరోగ్యంపై అవగాహన పెంచుకుంటూ క్రమం తప్పకుండా వ్యాయామం, యోగాసనాలు చేయడం వల్ల ఆరోగ్యం బాగుంటుంది. ఇది అందిరికీ తెలిసినా.. ఎలా చేయాలో తెలియక కొందరు, సరైన శిక్షణ కేంద్రాల్లేవని మరికొందరు శారీరక, మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారు. పరిస్థితిని చక్కదిద్ది ప్రజలకు చక్కని ఆరోగ్యం అందించేందుకు ప్రత్యేకంగా యోగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. దీనికనుగుణంగా చర్యలు ప్రారంభించింది. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా పలు ఆయుష్ ఆసుపత్రులను హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలుగా ఏర్పాటుచేయడానికి కేంద్రం ప్రత్యేకంగా నిధులను కేటాయించింది. ఇందులో ఆయుష్, హెూమియో, దీర్ఘకాలిక వ్యాధులను దూరం చేయడంతో పాటు చిన్నచిన్న అనారోగ్య సమస్యలను చాలావరకు దూరంగా ఉంచడానికి యోగా ఉపయోగపడ్తుందన్న కారణంతో ఈ కేంద్రాల్లో యోగాను అందుబాటులోకి తీసుకురానున్నారు. జిల్లా పరిధిలో పదిచోట్ల వీటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కొన్ని చోట్ల పనులు మొదలవగా, మరికొన్నిచోట్ల ప్రారంభించాల్సి ఉంది. నిర్మల్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రెండు, కడ్తాల్, పొన్కల్, గుండంపెల్లి, కుంటాల, బాసర, తానూరు, పల్సి, దేగాంలోని ఆయుష్ ఆసుపత్రుల్లో యోగా కేంద్రాలు సిద్ధం చేయనున్నారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా పలు ఆయుష్ ఆసుపత్రులను హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలుగా ఏర్పాటుచేయడానికి కేంద్రం ప్రత్యేకంగా నిధులను కేటాయించింది. ఇందులో ఆయుష్, హెూమియో, ఒక్కోదానికి రూ. 6 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. 18/20 పరిమాణంలో కేంద్రాలను నిర్మించనున్నారు. జిల్లాకేంద్రంలో ప్రజల రద్దీ, అవసరాలను దృష్టిలో ఉంచుకొని రెండింటినీ కలిపి ఒకేచోట 18/40 పరిమాణంలో నిర్మిస్తున్నారు. మరో నెలరోజుల్లో పూర్తిస్థాయిలో ఇది సిద్ధం కానుంది. బాసర, కుంటాల, దేగాం ప్రాంతాల్లోనూ నిర్మాణం పూర్తయ్యింది. మిగతాచోట్ల పనులు ఇంకా ప్రారంభం కాలేదు.

# సిగ్నళ్లు అలంకారప్రాయమేనా..!



నర్సాపూర్: ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సిగ్నళ్లు కీలకం. వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు వీటిని ఏర్పాటుచేస్తుంది ప్రభుత్వం. అలాంటివి కీలక వ్యవస్థ పని చేయకపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. నిర్వహణ కొరవడి అలంకారప్రాయంగా మారాయి. జిల్లాలో మెదక్, నర్సాపూర్ పట్టణాల్లో వీటిని అందుబాటులోకి తీసుకొచ్చారు. మొదట్లో బాగానే ఉన్నా ఆ తర్వాత నిరుపయోగంగా మారడం గమనార్హం. మెదక్‌లోని ప్రధాన కూడల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రం అవుతుందనే ఉద్దేశంతో కొన్ని నెలల క్రితం రూ.15 లక్షలు వెచ్చించి రాందాస్, అంబేద్కర్, బోధన్ చౌరస్తాల్లో ట్రాఫిక్ సిగ్నళ్లను బిగించారు. నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పూర్తి స్థాయిలో పని చేసిన దాఖలాలు లేవు. బోధన్ చౌరస్తాలో సిగ్నల్స్ వ్యవస్థ ఏర్పాటుచేశాక నెలల పాటు అలంకారప్రాయంగానే ఉన్నాయి. ఎట్టకేలకు అందుబాటులోకి తెచ్చారు. అక్కడ షురూ అయిందో లేదో ప్రధాన కూడలి రాందాస్ చౌరస్తాలో పని చేయడం లేదు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్తుండటంతో తోటి ప్రయాణికులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. కాస్త దృష్టిసారించి మరమ్మతులు చేయిస్తే సరిపోతుంది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై మెదక్ పుర ఛైర్మన్ చంద్రపాల్‌ను వివరణ కోరగా.. క్షేత్ర స్థాయిలో పరిశీలించి మరమ్మతు చేయించి త్వరలో అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నర్సాపూర్ మీదుగా రెండు జాతీయ రహదారులు వెళ్తున్నాయి. బోధన్, బాన్సువాడ, మెదక్ నుంచి హైదరాబాద్‌కు, సంగారెడ్డి నుంచి గజ్వేల్, సిద్దిపేటకు నర్సాపూర్ మీదుగానే అధికంగా రాకపోకలు సాగిస్తుంటారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవకుండా కొన్నేళ్ల కిందట ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ అందుబాటులోకి తీసుకొచ్చారు. నర్సాపూర్-తూప్రాన్, మెదక్, హైదరాబాద్, సంగారెడ్డి మార్గాల్లో ఏర్పాటు చేసిన ఏ ఒక్కటీ పనిచేయడం లేదు. ఆయా దారులన్నీ ఎప్పుడూ బిజీగా ఉంటాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**